www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
ఆదివారం
10-05-2026
RNI No : TGTEL/25/A1676
సంపుటి : 01 | సంచిక : 297 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
CMD




## ప్రధాని మోదీ పర్యటనకు సర్వం సిద్ధం

- నేడు ప్రధాని హైదరాబాద్ పర్యటన
- బహిరంగసభలో ప్రసంగంపై ఉత్కంఠ
- పార్టీ ముఖ్య నేతలతో భేటీ
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా శంకుస్థాపన
- 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు
- సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం
- మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 వరకు అమల్లో ట్రాఫిక్ ఆంక్షలు

2



## బెంగాల్ బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా సువెందు అధికారి

- ప్రమాణ స్వీకారానికి హాజరైన మోదీ, అమిత్ షా, చంద్రబాబు
- సీనియర్ నేత కాళ్లు మొక్కిన ప్రధాని
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సోనార్ బంగ్లా శకం ప్రారంభం: సువేందు అధికారి

2



## తమిళనాడు సీఎంగా విజయ్ !

- తమిళనాడు రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు
- టీవీకే పార్టీకి మద్దతు ప్రకటించిన వీసీకే, ఐయూఎంఎల్
- 120 సీట్ల బలంతో గవర్నర్ ను కలిసిన విజయ్
- విజయ్ తో భేటీ కోసం కేరళ పర్యటన రద్దు చేసుకున్న గవర్నర్
- నేడు చెన్నై నెహ్రూ స్టేడియంలో ఉ. 10 గం.లకు ప్రమాణ స్వీకారం !



2

## తెలంగాణ బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలి

- ప్రధాని మోదీ కి టీఆర్ఎస్ చీఫ్ కవిత బహిరంగ లేఖ
- తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించి నాలుగు కీలక అంశాలు ప్రస్తావన

2








## ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలి

### విశ్వంభర దినపత్రికకు ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రతినిత్యం సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చినప్పుడే ప్రజలు తప్పక ఆదరిస్తారని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారము "విశ్వంభర" దినపత్రికకు ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీకి కొమ్ము కాయకుండా పనిచేసే పత్రికలను అందరూ తప్పక ఆదరిస్తారని తెలిపారు. ఎడిటోరియల్ పేజీలో వచ్చే కథనాలు ఎంతో వివరణఆత్మకంగా ఉన్నాయని మరింత మెరుగుపరుచుకుంటే అందరికీ ఉపయోగపడుతుందని తెలిపారు. కృషి, పట్టుదల, నిరంతర శ్రమతోనే విజయాలు సాధ్యపడతాయని, అలా భవిష్యత్తులో మరింతగా శ్రమించి విశ్వంభర దినపత్రికను ఉన్నత శిఖరాల్లోకి తీసుకువెళ్లాలని కోరారు.

## పేదింటి ఆడపిల్లల వివాహానికి పూస్తె మట్టెలు అందజేసిన ఉప్పల దంపతులు



**విశ్వంభర, నాగోల్ :** నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల్ శ్రీనివాస్ గుప్త , ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న ఆడపిల్లల వివాహానికి పూస్తే మేట్టెలు అందజేశారు.కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం సిరసముందర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గం కి చెందిన నీరడి అంజవ్వ, నీరడి యాదరావ్ దంపతుల కుమార్తె సాత్విక వివాహానికి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా షామీర్ పేట {వైశ్య సామాజిక వర్గం}రాపాని ఎల్లయ్య యాదమ్మ కుమార్తె లలిత వివాహానికి, ఓల్డ్ మలక్ పేటకి చెందిన ఎడ్ల అనురాధ ఎడ్ల ఈశ్వర్ (ముదిరాజ్ సామాజిక వర్గం) కుమార్తె శివాని వివాహానికి వారి తండ్రి పక్షవాతం తో బాధపడుతూ వారి తల్లి కూలీ పనులు చేసుకోవడం జరుగుతుంది.వారి కుటుంబానికి పూస్తే మట్టెలు చీర ,గాజులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం అని దానిలో భాగంగానే పేదింటి ఆడపిల్ల వివాహానికి అండగా నిలవాలని ఎంతో మందికి పూస్తే మట్టెలు చీర అందజేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తుంకుంట నర్సిరెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాయకులు కొలిపాక నారాయణ, నరేష్ గుప్త, ప్రవీణ్ గుప్త, శ్రీధర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో విషాదం

### లింగోజిగూడవాసి స్విమ్మింగ్ పూల్ లో పడి టమృతి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** అమెరికాలోని వర్జినియా రాష్ట్రంలో నివాసముంటున్న వీణ ఒక ఫంక్షన్ నిమిత్తం రెండు రోజుల క్రితం ఫ్లోరిడా వెళ్లగా, అక్కడ స్విమ్మింగ్ పూల్లో జరిగిన దుర్ఘటనలో ఆమె మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. వీణ తల్లిదండ్రులు దేవేందర్ రెడ్డిసునీత దంపతులు ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని లింగోజిగూడ డివిజన్ న్యూ శివపురి కాలనీలో నివాసం ఉంటున్నారు.ఈ విషాద వార్త తెలుసుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వీణ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వీణ భౌతిక కాయాన్ని త్వరలోనే ఇండియాకు రప్పించేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు . క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో భారస నాయకులు వరప్రసాద్ రెడ్డి, తిలక్ రావు, తోట రాజశేఖరరెడ్డి, ఆశిష్ పాల్గొన్నారు.

### జనగణన – 2027 సెల్ఫ్ ఇన్యూమరేషన్ కొరకు అవగాహన రన్




**విశ్వంభర, ఎల్బీనగర్ :** తొలి దశ జనగణ మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవడానికి మే 10 చివరి తేదీ. హయత్ నగర్ సర్కిల్ పరిధిలో వివేకానంద పార్క్, వనస్థలిపురం నందు వాకర్లకు సెల్ఫ్ ఇన్యూమరేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం తోపాటు వివేకానంద పార్క్, వనస్థలిపురం నుండి రెడ్ వాటర్ ట్యాంక్ వరకు రెడ్ వాటర్ ట్యాంక్ నుండి వివేకానంద పార్క్, వనస్థలిపురం వరకు 2కిలోమీటర్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చార్జ్ జనగణన అధికారి , ఇన్చార్జ్ డిప్యూటీ కమిషనర్, దినేష్ సింగ్, ఇంచార్జి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నర్సింగ్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , అసిస్టెంట్ ఇంజనీర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సాయి తరుణ్, లక్ష్మీ దీపక్, టాక్స్ ఇన్స్పెక్టర్స్ సుధాకర్, నాగయ్య, ఆయూబ్ ఖాన్, జాహీద్, ఆంజనేయులు, బిల్ కలెక్టర్లు శివరాజ్ , విశ్వజిత్ రెడీ, శిరీష యాదవ్, అర్చన, మహేష్, సానిటరీ జవాన్లు, సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు , రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

### 57 మెమోపై యూటర్న్ అనైతికం: టిఎస్ యుటిఎఫ్

**విశ్వంభర, హైదరాబాదు :** 57 మెమో అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి విరుద్ధంగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడం అనైతికమని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ విమర్శించారు. జాతీయ పెన్షన్ పథకం అమలు తేదీకి ముందు నోటిఫికేషన్ పొందిన ఉద్యోగులకు పాత పెన్షన్ ఎంపిక అవకాశమివ్వాలన్న కేంద్ర ఉత్తర్వులను అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, హైకోర్టు తీర్పును సవాలు చేయడం సరైంది కాదన్నారు. జెఏసితో జరిగిన చర్చల్లో పదిహేను రోజుల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పి అదే రోజు సుప్రీంకోర్టును ఆశ్రయించడం బాధాకరమని పేర్కొన్నారు. 2003 డియస్సీ నోటిఫికేషన్ ఉన్నప్పటికీ కోర్టు కేసుల కారణంగా నియామకాల్లో ఆలస్యం జరిగి, 2004 సెప్టెంబర్ తర్వాత నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

# కేజీ బేసిన్ గ్యాస్, చమురు సంపదను రాష్ట్రానికి 50 శాతం వాటా ఇవ్వాలి

### సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ



**విశ్వంభర, న్యూఢిల్లీ :** కాకినాడ కు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భంనుండి 2024, జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమయింది. క్రిష్ణా గోదావరి బేసిన్ లో గ్యాస్ తోపాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుంది. ఆంధ్ర తీరంలోవున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయి. మన తీర ప్రాంతంలో చమురు ఉత్పత్తి ఆంధ్ర ప్రజల ఆర్థికాభివృద్ధి కి చాలా కీలకమైనదన్న విషయం మీకు తెలిసిందే అలాంటి ఇంతటి గొప్ప సంపద పై కేంద్ర మంత్రిగా ఆలోచన చేయాలని ఏపీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరావు తో పాటు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జాతీయ సమితి సభ్యులు జేవీ సత్యనారాయణ మూర్తి, తాటిపాక మధు లు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం పాత్రికేయులతో కె రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏప్రాంతంలో నైనా స్థానికంగా లభ్యమయ్యే సహజవనరులను ఉపయోగించుకునే హక్కు ఆప్రాంతానికే వుంటుందనేది సహజ న్యాయ సూత్రం. సహజవనరులు ఏ రాష్ట్రంలో వుంటే ఆ రాష్ట్రానికి ఉత్పత్తిలో 50 శాతం కేటాయించాలని 12 వ ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పింది. మన అవసరాలు తీర్చకుండానే 1500 కి.మీ. దూరానవున్న గుజరాత్, మహారాష్ట్ర కు మన తీరం నుండి గ్యాస్ ను తరలిస్తూ ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతానికి న్యాయమైన గ్యాస్ కేటాయింపుల కోసం , న్యాయమైన ధర కోసం, న్యాయమైన 50 శాతం లాభం వాటా కోసం వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తీవ్రంగా కృషి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. అయినా గ్యాస్ కేటాయింపులు, ఆదాయం లో సగం పొందలేకపోయాం. గ్యాస్ ను కొట్టేయటమే కాకుండా చమురు పై దృష్టి సారించారు . కే జీ బేసిన్ లో చమురు ఉత్పత్తి ప్రారంభం కాగానే కేంద్ర ప్రభుత్వాధినేత మోడీ, ఉత్తర భారత దేశ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా విపరీత ప్రచారాన్ని ఇచ్చారు. ఆంధ్ర దేశం స్పందించలేదు. ప్రభుత్వ అండతో సహజవనరులు రిలయన్స్ లాంటి కార్పొరేట్ కంపెనీలపాలవుతున్నాయి. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ను ప్రైవేట్ పరం చేయపూనుకున్నారు. కే జీ బేసిన్ లోని చమురు, గ్యాస్ లపై మన వాటాను సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమయింది. జరుగుతున్న మోసం గురించి అవగాహన వున్న మీరు కార్యాచరణ చేపట్టాలని కోరారు.

# ఆర్కపల్లి దేవాదాయ భూములపై కన్నేసిన భూ బకాసురులు .!






**విశ్వంభర, కల్వకుర్తి :** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఆర్కపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 88,241, 242, 283 సర్వే నెంబర్లలోని 33 ఎకరాల 20 గుంటల దేవాదాయ శాఖ పరిధిలోని భూమికి పంగ నామం పెట్టిన ఆర్కపల్లి మాజీ ఎం.పి.టి .సి భర్త కల్లు రాజశేఖర్ రెడ్డి,ప్రస్తుత సర్పంచ్ భర్త కల్లు తిరుపతి రెడ్డి ,మరికొంత మంది చేతులు ఉన్నట్టు గ్రామా ప్రజలు తెలిపారు .ఎన్నో రోజులుగా భూమి వివాదం చెల రేగుతుండగా మల్లి తెరపైకి వచ్చింది.ఈ వ్యవహారం లో దేవాలయ చైర్మన్ ఉన్నట్టుగూడ విశ్వాస నీయ సమాచారం.దాద్దపు ఐదు సంవత్సరాలనుండి జరుగుతుండగా సంతకాలు చేసిన ఐదుగురు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా తమ పని తాము చేసుకుంటూపోతున్నారు.తప్పుచేసిన దొంగలు బాజాప్తా తిరుగుతుంటే ,అన్యపుణ్యం తెల్వని అమాయకులు మాత్రం భూమి కోసం పోరాడటం విచిత్రం.కాగా వారికీ సహాయ సహకారాలు చేసే వారు సైతం ముందుకు రాకపోవటం తో దొంగలు రాజువలె తిరగటం అందరిని విస్మయానికి గురిచేస్తుంది .అస్సలు సంతకాలు చేసిన దొంగలను తిరిగి ఆ భూమి గుడికి అప్పచెప్పాలని ఆర్కపల్లి యువకులు,హిందూ సంఘాల నాయకులూ కోరుతున్నారు.ఇదే విషయం పై ప్రాంత ప్రస్తుత ఎం ఎల్ ఏ కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టి కి తీసుక పోయామని తెలిపారు.ప్రస్తుతం ఆ భూమికి రావటం గమనార్వం . గుప్పుచప్పుడు కాకుండా గుడి మాన్యానికి ఎసరుపెట్టిన ఆల్ పార్టీ(CONGRESS,brs,bjp) నాయకుల బాగోతం ,దేవుడీమాన్యం దొంగలెత్తుకపోతుంటే దీపం కోసం ఖర్చులు పెట్టిన అస్సలు భక్తుడు.!అందరు రియల్ ఎస్టేట్ చేసే వాళ్లే ..!సంతకాలు చేసి తప్పు చేసినట్టే అంటే వినేవాడు ఎర్రిపూ ..!తెల్లకాగితం పై సంతకం చేసేఅంత అమాయకుల ఆ ఐదుగురు ..!హనుమాన్ టెంపుల్ భూముల వ్యవహారం లో తప్పెవరిది.! ఈ భూమి మొత్తం ఆంజనే యస్వామి దేవాలయం పరిధిలోనే ఉంది. ఈ దేవా లయంలో సేవలు చేసే పూజరులకు జీవోనాసాధికోసం మాత్రమే భూమిని ఉపయోగించుకోవాలి. కానీ ఆ భూమిపై ఎలాం టి హక్కులగానీ ఆ పూజరికి ఉండటే ఆ గ్రామాన్ని వదిలేసిన పూజరి వారసులు వచ్చి ఆ భూమి తమదేనని దర్జాగా విక్రయించారు. అయితే భూరికార్డు ప్రకారం పట్టాదా రుడి కాలంలో ఆంజనేయస్వామి దేవాలయంగా కాస్తుకాలంలో అప్పటి పూజరి పేరు నమోదైయింది. అదే క్రమంగా రికార్డుల్లో పూజరి పేరుతో కాస్తుకాలంలో వస్తున్నటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి భూ చట్టం ప్రకారం యాజమానికే సర్వ హక్కులు కల్పించింది. కానీ రెవె న్యూ అధికారులు గత ప్రభుత్వం తీసు కొచ్చిన భూ హక్కు చట్టాలను కాలరాసే విధంగా ఓఆర్సీలు జారీ చేశారు. ఏ లెక్కన చూసిన పూజరికి ఈ దేవాదా య భూములపై ఎలాంటి హక్కులు లేవు. ఎందుకంటే ఆంజ నేయస్వామి దేవాలయం శిథిలమై యేండ్లు గడుస్తున్నప్పటికే ఆ పూజరి సేవలు మానే శాడు. క్రమాల నిర్వహణకు ఇబ్బంది అవుతుందని అప్పటి దేవాదాయ శాఖ అధికారులు ఈ భూమని కౌలు కోసం వేలం వేయడం జరిగింది. అందులో భా గంగానే స్థాని కులం దేవాదాయ భూముల నుంచి వచ్చే కౌలు ఆదాయంతో నిత్యం పూజలు చేయడం ఆనవాయితీగా మారింది. ఇలాంటి సందర్భాలను గమనించకుండా అప్పటి రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటాచారి ఏకపక్ష నిర్ణయం ఫిర్యాదులు పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆ దేవాదాయ భూమిని కాపాడుకోవాలని విశ్వప్రయ త్నలు చేస్తున్నమని తెలిపారు. మండలంలోని పలు దేవాదాయభూముల పరిస్థితి కూడా అదేవిధంగా ఉంద న్నారు. ఈ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికా రులు కాసులకు కక్కుర్తిపడి రియల్ వ్యాపారులకు అప్పగించేందుకు ఓఆర్ సిఇస్తున్నారు. ఇబ్రహీంపట్నం యా, వర్ఫ్ భూములకు వందల సంఖ్యలో ఎన్వోసీలు, ఓఆర్సీలు ఇచ్చి రియల్ వ్యాపారులకు అండగా నిలబ డిన వైనం ఉంది. రికార్డులకు విరుద్ధం గా రెవెన్యూ డివిజన్ అధికారులు వ్యవహారించడంతో ఆ భూములను కాపా డుకోవాడానికి స్థానిక ప్రజలు కోర్టులు, ట్రిబ్యూనల్ చూట్టు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నా మన్నారు. అయినప్పటికి రెవెన్యూ అధికారులు రికార్డుల ఆధారంగా వాధించడం పక్కకు పెట్టి కేవలం రియల్ వ్యా పారి ప్రయోజనాల కోసమే సమాధానాలు చెప్పడం సిగ్గు చేటు. మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని దేవాదాయ భూములకు గత ఆర్డీవో ఓఆర్సీ ఇచ్చారు.

# జనగణనలో బీసీల లెక్కింపు చేయాలి: విహెచ్




**విశ్వంభర, హైదరాబాదు :** దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణనలో బీసీ వర్గాలను తప్పనిసరిగా చేర్చాలని, జనాభా ప్రాతిపదికన 60 శాతం బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపీ వి.హనుమంత రావు నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. అంబర్‌పేటలోని ఆయన నివాసంలో శనివారం ప్రారంభమైన ఈ దీక్షకు రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జన గణనలో ఓబీసీలను కూడా లెక్కించాలనే డిమాండ్‌ను పలు మార్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదని పేర్కొన్నారు. బీసీల పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీలు కోదండరాం, తీన్మార్ మల్లన్న, ఓబీసీ కమిటీ చైర్మన్ శంకరయ్య, కన్వీనర్లు ధనలక్ష్మీ, కే. వెంకటేష్, సంతోష్, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, మాజీ కార్పొరేటర్ నారాయణస్వామి, పులి జగన్, గరిగంటి శ్రీదేవి రమేష్ , బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్, మేకపోతు నరేందర్ గౌడ్, మోత రోహిత్ ముదిరాజ్ ,,ఆర్ లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్ గౌడ్ , రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు



**విశ్వంభర, హైదరాబాద్:** 99 రోజుల ప్రజా పాలన్ ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేచే విద్యా శాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణ పై సంబంధిత ఉన్నతాధికారులతో కలసి జిల్లా కలెక్టర్లతో నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . విద్యా శాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకు ముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియొ కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కమీషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి సంస్థాగత ఎన్నికలు



**విశ్వంభర, హైదరాబాద్ :** మే 12వ తేదీన హైదరాబాదులో జరిగే తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర 4వ ప్లీనరీ నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల నోటిఫికేషన్ నిన్న విడుదలైంది. శనివారం ప్రొఫెసర్ కోదండరాంను అధ్యక్షులుగా బలపరుస్తూ 3 సెట్ల నామినేషన్లను పార్టీ నాయకులు దాఖలు చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియకు పార్టీ సీనియర్ నేతలు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు ప్రధాన ఎన్నికల అధికారిగా, మహమ్మద్ అఫ్జల్ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 12న హైదరాబాద్లో జరిగే రాష్ట్ర నాలుగవ ప్లీనరీలో నూతన అధ్యక్షుని ఎన్నికను లాంచనంగా ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కుంట్ల ధర్మార్జున్, బైరి రమేష్, నిజ్జన రమేష్, ఆశప్ప, పల్లె వినయ్ కుమార్, యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సలీమ్ పాషా, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాసం పల్లి అరుణ్ కుమార్, కార్మిక విభాగం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరసయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ధారసత్యం, యూత్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్ర వీరన్న, యూత్ రాష్ట్ర కోఆర్డినేటర్ కొత్త రవి, పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ హనుమంత రెడ్డి, భువన గిరి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్, పార్టీ నాయకులు సర్దార్ వినోద్ కుమార్, రసూల్, జహీరుద్దీన్, బాలరాజు తదితరులు హాజరయ్యారు.

## ఇంటర్ విధానాలపై స్పష్టత లేక విద్యార్థుల్లో ఆందోళన: గౌరీ సతీష్




**విశ్వంభర, హైదరాబాదు :** రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యపై తీసుకునే నిర్ణయాలపైనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉందని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరీ సతీష్ తెలిపారు. హైదరాబాదు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో 1460 జూనియర్ కళాశాలలు ఉండగా సుమారు 9 లక్షల 50 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. 2026-27 విద్యా సంవత్సరానికి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ, ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు, ప్రభుత్వ కళాశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రులు బోధన విధానంపై ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక అయోమయంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించి అనిశ్చితిని తొలగించాలని కోరారు. అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ వరద రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ వీరారెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త శ్రావణ్ కుమార్, జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఉద్యోగ హామీలు, విభజన వాగ్దానాలపై మోదీకి ఏఐవైఎఫ్ లేఖ




**విశ్వంభర, హైదరాబాదు :** ఉద్యోగ హామీలు, విభజన చట్టంలోని వాగ్దానాల అమలుపై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర బహిరంగ లేఖ విడుదల చేశారు. హిమాయత్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాలేదని, నిరుద్యోగం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణకు ఇచ్చిన హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, విద్యాసంస్థల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు. రైల్వేల్లో పోస్టుల కోత నిర్ణయాన్ని ఖండిస్తూ, యువత వ్యతిరేక విధానాలను ఉపసంహరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నేతలు నేర్లకంటి శ్రీకాంత్, టి. సత్యప్రసాద్, సల్మాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

### జనగణన పై అవగాహన ర్యాలీ




**విశ్వంభర, సరూర్ నగర్ :** దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన కు ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ సరూర్ నగర్ సర్కిల్ అధికారులు, వి ఎం హోమ్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు సంయుక్తంగా వి ఎం హోమ్ గేట్ నుండి కొత్తపేట చౌరస్తా వరకు "2 కే రన్" నిర్వహించారు.. దారి పొడుగునా జనగణనలో అందరూ తప్పకుండా పాల్గొనాలని.. జన గణన కోసం సెల్ఫ్ ఎన్యుమరేషన్ కూడా చేసుకోవచ్చని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ జన గణన మీద ప్రతి పౌరుడు శ్రద్ధ వహించాలని.. జన గణన కోసం "సెల్ఫ్ ఎన్నిమరేషన్ " కోసం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అని అన్నారు. కార్యక్రమంలో సరూర్నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, సరూర్నగర్ సర్కిల్ సెంటర్ ఇన్స్పెక్టర్ బుచ్చయ్య, శానిటేషన్ అధికారి చందన, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బేర బాలకిషన్ , కబీర్దాస్ గౌడ్, జక్కుల శ్రీశైలం యాదవ్, ఆర్గనైజర్ ఐలయ్య యాదవ్, శశిధర్ రెడ్డి, కైరం కొండ ధనంజయనేత.. టీ క్లబ్ ఇంచార్జ్ చిక్క మల్లికార్జున్ నేత.. సదానంద్ నేత పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరో ప్రపంచం నేటి యువతకు

# ఇది కవిత కాదు... ఒక ఎమోషన్!

“ శ్రీశ్రీ ఈ కవిత రాసిన కాలం నాటి సామాజిక పరిస్థితులను ఒకసారి గుర్తు చేసుకుంటే, భారతదేశం తీవ్రమైన సామాజిక, రాజకీయ సంక్షోభాల్లో కూరుకుపోయి ఉంది. స్వాతంత్ర్య కాంక్ష ఒకవైపు, అంతర్గత అసమానతలు మరోవైపు సమాజాన్ని పీడిస్తున్న తరుణమది. స్వాతంత్ర్యానంతరమూ పేదరికం నీడలా వెన్నాడుతూనే ఉంది, అణగారిన వర్గాల కన్నీళ్లు ఆగలేదు. ఆ నేపథ్యంలో మరో ప్రపంచం అనే పదాలు కేవలం ఒక కవితా ప్రయోగం కాదు అవి ఒక విప్లవ ప్రకటన. అవి వ్యవస్థపై సంధించిన నైతిక ధిక్కారం.ఎముకలు క్రుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా! చావండి! అని ఆయన ఎంతో నిష్ఠురంగా, స్పష్టంగా చెప్పాడు. ఇది కేవలం వృద్ధులను ఉద్దేశించి అన్న మాట కాదు . నిష్క్రియాపరులకు, అవకాశవాదులకు, మార్పును చూసి వణికిపోయే భీరువులకు ఆయన నేరుగా చేసిన హెచ్చరిక. నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా! రారండి! ఈ పిలుపులో ఆయుధాలు పట్టమని అర్థం లేదు. ఇది ఒక మేధోగత, నైతికమైన యుద్ధానికి పిలుపు. సమాజంలోని జడత్వాన్ని, నిరాశావాదాన్ని ఎదిరించే ధైర్యానికి ఆహ్వానం. నేటి డిజిటల్ యుగంలో కూడా యువత ఈ పంక్తులను మళ్ళీ చదవాలి, ఎందుకంటే ఈ నేల ఇంకా ఆ మరో ప్రపంచం కోసం అర్రులు చాచుతూనే ఉంది.ఇరవై ఒకటవ శతాబ్దపు యువత ఎదుర్కొంటున్న సవాళ్లు పాత కాలపు సవాళ్ల కంటే భిన్నంగా ఉండవచ్చు, కానీ వాటి తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. నిరుద్యోగం లక్షలాది మంది కలలను చిదిమేస్తోంది. సామాజిక అసమానతలు కొత్త రూపాల్లో చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. రాజకీయ నిరాసక్తత యువతను నిర్వీర్యపరుస్తుంటే, సోషల్ మీడియా భ్రమల చెరలో యువ మేధస్సు చిక్కుకుపోతోంది. ఇలాంటి గందరగోళ స్థితిలో శ్రీశ్రీ ప్రశ్న మనల్ని ఉలిక్కిపడేలా చేస్తుంది. కనబడ లేదా మరో ప్రపంచపు జలపాతం? అని ఆయన అడుగుతున్నారంటే, ఆ మేలైన ప్రపంచం ఇప్పటికే ఉంది, అది మన కళ్ళ ముందే ఉంది, దాన్ని అందుకోవడానికి మనం చేయి చాచాలి అని అర్థం.



ఈ తరం యువత వద్ద సాంకేతిక విజ్ఞానం అనే అద్భుతమైన ఆయుధం ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), జీవ సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, మరియు సామాజిక న్యాయం ఈ రంగాల్లో ఒక నవలోకాన్ని నిర్మించే సత్తా నేటి తరం సొంతం. అయితే, ఇక్కడ కావలసింది కేవలం నైపుణ్యం మాత్రమే కాదు, శ్రీశ్రీ చెప్పిన ఆ హృదంతరాళపు గర్జన . లోపల నిద్రిస్తున్న ఆత్మ గౌరవాన్ని, సామాజిక స్పృహను మేల్కొల్పగలిగే స్ఫూర్తి అవసరం. ఒక తరం మేల్కొంటే చాలు, ఒక సమాజం మారుతుంది. ఒక సమాజం మారితే, ఒక జాతి మొత్తం పరివర్తన చెందుతుంది.నదీ నదాలూ, అడవులు, కొండలు, ఎడారులు మన కడ్డంకి? అని శ్రీశ్రీ ప్రశ్నించాడు. నిజానికి అవేవీ అడ్డంకులు కావు. నిజమైన అడ్డంకులు బాహ్య ప్రపంచంలో లేవు అవి మన అంతరంగంలో ఉన్నాయి. మనలోని భయాలు, సందేహాలు, రేపటి గురించిన దిగులు, మరియు తాత్సారం అవే మనల్ని కట్టిపడేసే నిజమైన సంకెళ్ళు.ఒక్కసారి చరిత్రను, మన చుట్టూ ఉన్న విజయగాథలను పరిశీలించండి. కటిక పేదరికంలో పుట్టి కలెక్టర్ అయినవారు, శారీరక వైకల్యాన్ని జయించి ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన ధీరులు, చదువుకు పైసలు లేకపోయినా ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తలైన వారు మన కళ్ళముందే ఉన్నారు. వారికి ఉన్న ఏకైక సాధనం పదండి ముందుకు అనే అచంచలమైన సంకల్పం. ఆ సంకల్పం ముందు హిమాలయాల వంటి అడ్డంకులు కూడా తలవంచక తప్పదు. శ్రీశ్రీ వర్ణించిన ఉష్ణరక్త కాసారం అనేది కేవలం ఒక అలంకారం కాదు. అది మార్పు కోసం తపించే ఆత్మలో రగిలే ఇంధనం. శివసముద్రమూ, నయాగరా వలె ఉరకండి! అన్నప్పుడు, ఆ ఉరవడే మన జీవన వేగం కావాలి.శ్రీశ్రీ తన కవితలో ఒక సంపూర్ణ సామాజిక చిత్రపటాన్ని ఆవిష్కరించాడు. దారి పొడుగునా గుండె నెత్తురులు తర్పణ చేస్తూ పదండి ముందుకు! ఈ వాక్యం ఒక కఠిన సత్యాన్ని బోధిస్తుంది. ఏ సామాజిక మార్పు కూడా త్యాగం లేకుండా సిద్ధించదు. మనమిప్పుడు అనుభవిస్తున్న స్వేచ్ఛ, సౌకర్యాల వెనుక ఎందరో మహానుభావుల త్యాగాలు ఉన్నాయి. ఆ బలిదానాలను వృథా చేయకుండా ముందుకు సాగడమే మనం వారికి ఇచ్చే అసలైన నివాళి.బాటలు నడచీ, పేటలు కడచీ, కోటలన్నిటినీ దాటండి! ఈ పంక్తులలో ఒక స్పష్టమైన కార్యాచరణ కనిపిస్తుంది. మొదట ఒక చిన్న అడుగు వేయాలి, ఆపై గ్రామాలను, పట్టణాలను చైతన్యవంతం చేస్తూ సాగాలి. చివరికి ఏ అడ్డంకి నీ సంకల్పం ముందు నిలవలేదు. ఇది కేవలం ఒక భౌతిక ప్రయాణం మాత్రమే కాదు. ఇది మేధోపరమైన, నైతికమైన మరియు ఆధ్యాత్మికమైన ప్రయాణం. మరో ప్రపంచపు కంచు నగారా విరామ మెరుగక మ్రోగింది! ఆ నగారా శబ్దం ఇప్పటికీ వినబడుతూనే ఉంది. అది అన్యాయం జరిగిన చోట, అసమానతలు రాజ్యమేలుతున్న చోట, ఆకలి కేకల మధ్య ప్రతిధ్వనిస్తూనే ఉంది. మనం ఆ శబ్దాన్ని వినే స్థితిలో ఉన్నామా అన్నదే అసలైన ప్రశ్న. కనబడ లేదా మరో ప్రపంచపు అగ్ని కిరీటపు ధగధగలు, ఎర్రబావుటా నిగనిగలు, హోమ జ్వాలల భుగభుగలు? ఈ పదచిత్రాలు కేవలం ఒక రాజకీయ సిద్ధాంతానికో, జెండాకో పరిమితం కావు. ఇవి ఒక ఉన్నత మానవ ఆకాంక్షకు ప్రతీకలు. ఆ అగ్ని కిరీటం జ్ఞాన వికాసానికి చిహ్నం. ఆ ఎర్రబావుటా సమానత్వపు స్వప్నానికి నిదర్శనం. ఆ హోమ జ్వాలలు సమాజంలోని అజ్ఞానాన్ని, కుళ్ళిన ఆచారాలను దహించే పవిత్ర తపస్సు.గతాన్ని చూస్తే, గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, భగత్ సింగ్ వంటి మహనీయులు తమదైన శైలిలో నవయుగాన్ని ఆవిష్కరించారు. వారు కూడా శ్రీశ్రీ చెప్పినట్టే త్రాచులవలెనూ, రేచులవలెనూ, ధనంజయునిలా సాగారు. ఆ విక్రమం, ఆ పట్టుదల ఈ తరం యువతకు ఆదర్శం కావాలి.ఈ కవిత కేవలం సాహితీ ప్రియుల కోసం కాదు .ఇది ఒక జీవన వేదం. ఇందులో ఐదు ప్రధాన సూత్రాలు దాగి ఉన్నాయి. మార్పు అనివార్యం మరో ప్రపంచం వస్తుందనే గట్టి నమ్మకం ఉంటేనే మనం అడుగు వేయగలం. నిరాశకు చోటు లేదు.నీవే సాధనానివి మార్పు ఎక్కడో రాదు, నీ నుండే మొదలవ్వాలి. రారండి అనే పిలుపు నీకే!జడత్వం మరణంతో సమానం , పనిచేయని తనం, బద్ధకం మనిషిని బ్రతికున్న శవంలా మారుస్తాయి. శ్రమ నీ ఆయుధం గుండె నెత్తురు తర్పణ అంటే కఠోర శ్రమకు సిద్ధపడటమే.సమిష్టి శక్తి శ్రీశ్రీ పదండి అన్నాడు, అంటే అందరం కలిసి వెళ్ళాలి. ఐకమత్యమే మహాబలం.మహా ప్రపంచం ధరిత్రి నిండా నిండింది! అని శ్రీశ్రీ దశాబ్దాల క్రితమే ప్రకటించాడు. ఆ ప్రపంచం ఇప్పుడు యువత కోసం ఎదురుచూస్తోంది. దానికి కావాల్సింది మేధావులు, ప్రశ్నించే గొంతుకలు, మరియు సృజనశీలురు. నేటి యువత చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ ఒక ప్రపంచాన్ని మార్చే శక్తిని కలిగి ఉంది. ఒక చిన్న పోస్ట్ సామాజిక ఉద్యమానికి ఊపిరి పోయగలదు, ఒక కొత్త ఆలోచన అద్భుతమైన మార్పును తీసుకురాగలదు.

శ్రీశ్రీ ఈ కవితలో ప్రభంజనంవలె హోరెత్తండి, భావ వేగమున ప్రసరించండి! అని కోరాడు. ఒక తుఫానులా, ఒక ప్రళయ ఘోషలా ముందుకు సాగమని ఉద్బోధించాడు. ఈ మేలుకొలుపు గీతం శతాబ్దాలు దాటినా తన ప్రభావాన్ని కోల్పోదు. మన వద్ద డిగ్రీలు ఉన్నాయి, టెక్నాలజీ ఉంది, అపారమైన అవకాశాలు ఉన్నాయి. కానీ శ్రీశ్రీ ఆశించిన ఆ లోపలి నిప్పు ఉందా?మీ హాస్టల్ గదుల్లో, ఆఫీసు క్యాబిన్లలో, పొలాల్లో ఎక్కడున్నా ఒక్క క్షణం ఆగి ఆలోచించండి. మరో ప్రపంచం మిమ్మల్ని పిలుస్తోంది. ఆ నగారా శబ్దం మీ అంతరాత్మలో వినిపిస్తోందా?పదండి! పదండి! పదండి ముందుకు! మరో ప్రపంచపు కణకణ మండే త్రేతాగ్ని మనల్ని ఆహ్వానిస్తోంది. శ్రీశ్రీ అగ్నిగీతం మళ్ళీ మళ్ళీ మనల్ని మేల్కొలుపుతూనే ఉంటుంది. ఆ ప్రభావాన్ని మన జీవితాల్లోకి ఆహ్వానిద్దాం. మరో ప్రపంచాన్ని మనమే సృష్టిద్దాం. అది సాధ్యమే, అది మన చేతుల్లోనే ఉంది!



- డా. సూర్యదేవర రామకృష్ణ,
ఫోన్ : 9490754169

# మే 10... సిపాయిల తిరుగుబాటు ప్రారంభ దినం

### ప్రథమ స్వాతంత్ర్య సమర చారిత్రక నేపథ్యం



ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'.

బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది.

ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది.1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగు బాటుగా మారి. తూర్పు భారత దేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో ముగిసింది. హత్యలకు పాల్పడిన వారికి తప్ప తిరుగు బాటులో పాల్గొన్న మిగతా వారందరికీ బ్రిటిషు ప్రభుత్వం 1858 నవంబరు 1 న క్షమాభిక్ష మంజూరు చేసింది. యుద్ధం ముగిసినట్లు ప్రకటించినది మాత్రం 1859 జూలై 8 నే.

### తిరుగు బాటుకు ముఖ్య కారణం...

1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఎన్ఫీల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. అయితే బ్రిటీష్‌వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి.

1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయపరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మత పిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీ సుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు.

1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్‌కీసరై లో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది. ఒకవారం పాటు అడుగడుగునా వీధి పోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. జూన్ 20న గ్వాలియర్లో చివరి ముఖ్య పోరాటం జరిగింది. ఈ పోరాటంలో రాణీ లక్ష్మీబాయి మరణించింది. అయితే చెదురు ముదురు పోరాటాలు 1859 లో తిరుగుబాటు దారులను పూర్తిగా అణచివేసే వరకూ జరిగాయి. నానా సాహిబ్, రావ్ సాహిబ్ పరివారము, తాంతియా తోపే, రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి, కున్వర్సింగ్, బీహారులోని రాజపుత్ర నాయకుడైన జగదీష్ పూర్, ప్రాణ్ సుఖ్ యాదవ్ మరియూ రెవారి తదితరులు బ్రిటిష్ వారిని ఎదిరించారు.

1857 తిరుగుబాటు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య మలుపు. బ్రిటిషు వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దుచేసి విక్టోరియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రాయిని నియమించారు. ఈవిధంగా భారత దేశం నేరుగా బ్రిటిషు పాలనలోకి రావడానికి తిరుగు బాటు కారణ భూతమయింది.



# అమ్మ : సృష్టికి ఆది అక్షరం.. అనురాగానికి నిలువుటద్దం

### అమ్మంటే ఒక అపురూప కావ్యం... నిస్వార్థానికి నిలువెత్తు రూపం

విశ్వసృష్టిలో వెలకట్టలేని ఏకైక పదం ‘అమ్మ’. కాలాలు మారినా, నాగరికతలు రూపాంతరం చెందినా, విలువల సమీకరణలు తారుమారైనా నిశ్చలంగా, నిస్వార్థంగా నిలిచే శక్తి మాతృత్వం. తల్లి అంటే కేవలం ఒక వ్యక్తి కాదు, అది ఒక అనుభూతి, ఒక అపురూప కావ్యం, సకల జీవకోటికి ప్రాణాధారమైన అమృతధార. భారతీయ సంస్కృతిలో “మాతృదేవోభవ” అని తల్లిని దైవం కంటే ముందే స్మరించుకోవడం మన సంస్కారానికి నిదర్శనం. ఆధునిక కాలంలో ప్రతి ఏటా మే నెల రెండో ఆదివారాన్ని ‘అంతర్జాతీయ మాతృ దినోత్సవం’గా జరుపుకోవడం ఒక ఆనవాయితీగా మారింది. 2026 సంవత్సరంలో మే 10వ తేదీన ఈ వేడుకను జరుపుకుంటున్న తరుణంలో, మాతృత్వంలోని అంతరార్థాన్ని, దాని చారిత్రక పరిణామక్రమాన్ని, సమాజ నిర్మాణంలో తల్లి పోషిస్తున్న అసాధారణ పాత్రను లోతుగా విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మాతృ దినోత్సవ మూలాలు ప్రాచీన గ్రీకు, రోమన్ సంస్కృతులలో కనిపిస్తాయి. గ్రీకులు దేవతల తల్లి అయిన ‘రియా’ను ఆరాధించేవారు. అయితే, ప్రస్తుత రూపంలో ఉన్న మాతృ దినోత్సవానికి పునాదులు అమెరికాలో పడ్డాయి. సామాజిక కార్యకర్త ఆన్ రీవ్స్ జార్విస్ తల్లుల ఆరోగ్యం, పారిశుధ్యం కోసం ‘మదర్స్ డే వర్క్ క్లబ్స్’ నిర్వహించేవారు. ఆమె మరణానంతరం, తన తల్లి చేసిన సేవలకు గుర్తింపుగా, తల్లులందరినీ గౌరవించేందుకు ఒక రోజు ఉండాలని ఆమె కుమార్తె అన్నా జార్విస్ అవిశ్రాంతంగా పోరాడారు. ఈ ఉద్యమ ఫలితంగా 1908లో వెస్ట్ వర్జీనియాలోని గ్రాఫ్టన్‌లోని ఆంద్రూస్ మెథడిస్ట్ చర్చిలో మొదటి సారిగా అధికారికంగా ఈ కార్యక్రమం జరిగింది. అన్నా జార్విస్ పట్టుదల చూసి, 1914లో అప్పటి అమెరికా అధ్యక్షుడు వుడ్‌రో విల్సన్ మే రెండో ఆదివారాన్ని జాతీయ సెలవు దినంగా ప్రకటించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తూ, మాతృత్వాన్ని పండగలా జరుపుకుంటున్నాయి.

భారతీయ ఇతిహాసాలు, పురాణాల పుటల్లో తల్లికి లభించిన స్థానం అనన్యం. “జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి” అన్న రామాయణ శ్లోకం తల్లిని, మాతృభూమిని స్వర్గం కంటే మిన్నగా ప్రబోధించింది. కౌసల్య శిక్షణలో రాముడు మర్యాదా పురుషోత్తముడిగా, జిజాబాయి మార్గదర్శకత్వంలో శివాజీ ఛత్రపతిగా, భువనేశ్వరీ దేవి ఆశీస్సులతో నరేంద్రుడు స్వామి వివేకానందగా రూపుదిద్దుకున్నారు. అంటే, ఒక వ్యక్తిని సమాజానికి ఉపయోగపడే శక్తిగా మలచడంలో తల్లి కేవలం జన్మనిచ్చే దానితో ఆగిపోకుండా, సంస్కార నిర్మాణకర్తగా నిలుస్తోంది. దేశాన్ని ‘భారతమాత’గా, భాషను ‘తెలుగు తల్లి’గా, ప్రకృతిని ‘ప్రకృతి మాత’గా భావించే విశాల దృక్పథం భారతీయులది. ఈ క్రమంలో మాతృ దినోత్సవం మనకు పరాయి దేశపు పండుగ కాదు, మన రక్తంలోనే ఉన్న గౌరవ భావానికి ఒక నూతన అభివ్యక్తి మాత్రమే.

గణాంకాల పరంగా చూస్తే, ప్రపంచ జనాభాలో సగం ఉన్న మహిళల్లో మెజారిటీ తల్లులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా మహిళల పనిగంటల్లో అత్యధిక భాగం ‘అన్‌పెయిడ్ కేర్ వర్క్’ (ప్రతిఫలం లేని సేవలు) కిందకే వస్తుంది. భారతదేశంలో




2021 అంచనాల ప్రకారం 67 కోట్లకు పైగా ఉన్న మహిళా జనాభాలో, గ్రామీణ ప్రాంతాల్లోని తల్లులు వ్యవసాయంలో 3040 శాతం శ్రమశక్తిని అందిస్తున్నారు. అయినప్పటికీ, ఇంటి పనిని ఆర్థిక కోణంలో ఎవరూ లెక్కించడం లేదు. ఒక గృహిణి చేసే వంట, ఇంటి నిర్వహణ, శిశు సంరక్షణ, వృద్ధుల సేవలను గనుక జీడీపీలో చేర్చితే, దేశ ఆర్థిక ముఖచిత్రమే మారిపోతుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. తల్లి చేసే సేవకు వెల కట్టలేము కానీ, ఆమె శ్రమకు సామాజిక గుర్తింపు కల్పించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత.

ఆధునిక శాస్త్ర విజ్ఞానం సైతం తల్లి ప్రాధాన్యతను గట్టిగా సమర్థిస్తోంది. శిశువు గర్భంలో ఉన్న స మయం నుండి తల్లి మానసిక స్థితి శిశువు మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపుతుందని ‘ఎపిజెనెటిక్స్’ వంటి శాస్త్రాలు నిరూపించాయి. శిశువు పుట్టిన తర్వాత లభించే తల్లి స్పర్శ, పాలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, సామాజిక భద్రతా భావాన్ని కలిగిస్తాయి. కరోనా వంటి విపత్కర కాలంలో తల్లుల పాత్ర మరింత స్పష్టమైంది. ఆసుపత్రుల్లో నర్సులుగా, డాక్టర్లుగా సేవలు అందిస్తూనే, ఇళ్లలో కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడటంలో తల్లులు కవచంలా నిలిచారు. క్లిష్ట పరిస్థితుల్లో సైతం నిబ్బరంగా ఉంటూ ధైర్యాన్ని నూరిపోసే మాతృశక్తి సమాజానికి వెన్నెముక వంటిది.

సాంకేతికత పెరిగిన నేటి యుగంలో సంబంధాల మధ్య దూరం పెరుగుతోంది. అణుకుటుంబాల సంస్కృతి, జీవనపోరాటంలో భాగంగా దూర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల తల్లిదండ్రుల పట్ల బాధ్యత తగ్గుతోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. పెరుగుతున్న వృద్ధాశ్రమాల సంఖ్య సామాజిక విలువల పతనానికి అద్దం పడుతోంది. మాతృ దినోత్సవం అంటే కేవలం సోషల్ మీడియాలో ఫొటోలు పెట్టడం లేదా ఖరీదైన బహుమతులు ఇవ్వడం మాత్రమే కాదు. వృద్ధాప్యంలో ఉన్న తల్లికి తోడుగా నిలవడం, ఆమె ఆరోగ్య అవసరాలను గుర్తించడం, కనీసం రోజుకు కొద్దిసేపు ప్రేమగా మాట్లాడటం అసలైన గౌరవం. తల్లికి కావాల్సింది ఆర్థిక సంపద కంటే, తన సంతానం నుండి లభించే ఆత్మీయత మాత్రమే.

ప్రస్తుతం తల్లుల బాధ్యతలు ద్విగుణీకృతమయ్యాయి. ఒకవైపు ఉద్యోగాల్లో రాణిస్తూ, మరోవైపు ఇంటి బాధ్యతలను భుజాన వేసుకుంటున్న ‘వర్కింగ్ మదర్స్’ సంఖ్య నేడు ప్రపంచవ్యాప్తంగా 47 శాతానికి చేరింది. అయితే వీరికి కార్యాలయాల్లో తగిన మౌలిక సదుపాయాలు, ప్రసూతి సెలవులు, సమాన వేతనం వంటి అంశాల్లో ఇంకా వివక్ష ఎదురవుతూనే ఉంది. మాతృత్వాన్ని గౌరవించడమంటే, ఆ తల్లికి సామాజికంగా, ఆర్థికంగా భద్రత కల్పించడం కూడా. మహిళా చైతన్యం పెరిగిన ఈ రోజుల్లో, తల్లులకు నిర్ణయాధికారాల్లో భాగస్వామ్యం కల్పించడం, వారి అభిరుచులకు ప్రాధాన్యత ఇవ్వడం నాగరిక సమాజ లక్షణం.

తెలుగు సాహిత్యంలోనూ తల్లి ప్రేమ అజరామరంగా వర్ణించబడింది. “అమ్మంటే అంతులేని అనురాగం” అని సినీ కవులు మొదలుకొని, ఆధునిక కవుల వరకు ప్రతి ఒక్కరూ అమ్మ మనసును అక్షరబద్ధం చేశారు. గ్రామీణ జానపదాల్లో “అమ్మో అని పలికినంతలోన అఖిల పాపాలు హరియించు” అనే సందేశం మాతృత్వం పట్ల ఉన్న భక్తిని చాటుతుంది. సాహిత్యం, కళలు, విజ్ఞానం—రంగం ఏదైనా తల్లి లేనిదే మనుగడ లేదనేది సత్యం.

ముగింపుగా చెప్పాలంటే, మాతృ దినోత్సవం ఒక రోజు వేడుక కాదు, అది జీవితాంతం కొనసాగాల్సిన ఒక కృతజ్ఞతా యజ్ఞం. తల్లి త్యాగానికి మనం ఇచ్చే ప్రతిఫలం ఏదీ ఆమె రుణాన్ని తీర్చలేదు. కానీ, ఆమెను గౌరవించే సంస్కృతిని తదుపరి తరాలకు అందించడం మన బాధ్యత. ‘అమ్మ’ అనే అక్షరం లోని మధురిమను, ఆమె చూపించే నిస్వార్థ ప్రేమను గుర్తిస్తూ, సమాజంలో తల్లితనపు విలువను పెంపొందించుకోవాలి. ప్రతి తల్లి ముఖంలో చిరునవ్వు కనిపించినప్పుడే ఆ సమాజం సుసంపన్నంగా, సుభిక్షంగా ఉంటుంది. మాతృమూర్తులందరికీ వందనం చేయడం అంటే, సాక్షాత్తూ సృష్టికర్తకు నమస్కరించడమే. ఈ 2026 మాతృ దినోత్సవం ప్రతి ఇంట్లో ప్రేమానురాగాల మేలుకొలుపు కావాలని ఆకాంక్షిద్దాం.



- రామకిష్టయ్య సంగనభట్ల
9440595494

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



విశ్వంభర,మహబూబాబాద్ జిల్లా:- ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచనలు ఆదేశాల మేరకు సంబంధిత అంశాలపై పకడ్బందీగా ముందుకెళ్తామన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సెన్సెస్ పై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు గూగుల్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, విద్యాశాఖ అధికారి సత్యనారా యణమూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ఈ ఈ అరుణ్ కుమార్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, సిపిఓ శ్రీనివాసరావు,డి.ఎస్ఓ రమేష్, డి ఎం సప్లై సివిల్ సప్లై నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యాపారం కాదు.. సామాజిక బాధ్యత

## తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం



విశ్వంభర, హిమాయత్ నగర్ : తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు కోదండరాం విద్యను వ్యాపార దృష్టితో కాకుండా సామాజిక బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. శనివారం హైదరాబాదు హిమాయత్ నగర్‌లో కెరీర్ పాయింట్ ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. "మాన వ సేవే మాధవ సేవ అన్నట్లుగా విద్య ద్వారా సమాజానికి సేవ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యను లాభాపేక్షతో నడపడం సమాజానికి హానికర మని పేర్కొన్నారు. విద్య ద్వారా విలువలు, సేవాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి వర్గానికి సమానంగా విద్య అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. కెరీర్ పాయింట్ నిర్వాహ కులు పి వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ హిమా యత్ నగర్ ప్రధాన రహదారిలో 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సులు, ఇంటర్మీడియ ట్ విద్యార్థులకు ఐఐటీ, నీట్ శిక్షణ అందిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నేతలు, విద్యావంతులు నర్సయ్య, సర్దార్ వినో ద్ కుమార్, ఆశప్ప, ధార సత్యం, పల్లె వినయ్, రాంచందర్, హనుమంత్ రెడ్డి, రసూల్ ఖాన్, గుమ్మడిదల శ్రీనివాస్, సుదేశ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై ఇంత వివక్షనా..?



విశ్వంభర, రామన్నపేట: సూరారం గ్రామంలో మే నెల ఏడవ తారీఖున జరిగిన కోట మైసమ్మ పండుగ సందర్భంగా దళితులు బోనం పెడుతుండగా బోనం పెట్టనీయకుండా అడ్డుకొని బోనం పగలగొట్టి మీరు ముందు పెడతారా బోనాలని? అని దళితులనే కారణం చేత అడ్డుకొని వారిని తల పగలగొట్టి చంపడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈ విషయం తెలిసిన తర్వాత ఎమ్మార్పీఎస్ బృందం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ సూరారం గ్రామానికి వెళ్లి గ్రామంలోని వాళ్ళ ఇంటి దగ్గరికి వెళ్లి బాధ్యులను అడిగి సంఘటన ఎలా జరిగిందని తెలుసుకొని, పరామర్శించడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈ దేశంలో స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా అంటరానితనం వివక్షత, కులం పేరుతో అవమానాలు చేస్తున్నారని, కొడుతున్నారని, చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని, కావున అలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా వారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని, పోలీసులతో మాట్లాడారు. లేని ఎడల జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసనల దీక్షలు చేపడుతమని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శివగళ్ళ మల్లన్న, ఎమ్మార్పీ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, మారయ్య, కోట రమేష్, చిరుమర్తి సైదులు, చిరుమర్తి ఉపేందర్, వెంకటేష్, నరసింహ, బందెల సైదులు, బందెల నర్సింహా, బందెల మహేష్, తదితర కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వేసవి శిక్షణ శిబిరాలు



విశ్వంభర, భద్రాచలం : పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన గిరిజన విద్యార్థుల 15 రోజుల వేసవి శిక్షణ శిబిరం శనివారం ఘనంగా ముగిసింది. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పి ఎమ్ ఆర్ సి ఏసీఎంఓ రమేష్ తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులలో దాగివున్న ప్రతిభాపాటవాలను వెలికితీసి వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే విధంగా విద్యతోపాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ, వ్యక్తిత్వ వికాసం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటి అనేక అంశాలలో నిపుణులచే ప్రత్యేక శిక్షణ అందించబడిందన్నారు. శిబిరం ముగింపు కార్యక్రమంలో జిసిడివో అలివేలు మంగతా యారుతో కలిసి పాల్గొన్న రమేష్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ విన్యాసాలు, జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నమూనాలను తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, క్యాంప్ ఇంచార్జ్ సీహెచ్ సుభద్ర, అసిస్టెంట్ క్యాంప్ ఇంచార్జ్ పి.జె నాగరాజు, హెచ్‌డబ్ల్యూఓ వసంత్, పీడీ మహాలక్ష్మి, పీఈటీలు, రిసోర్స్ పర్సన్స్ నటరాజ్, అజ్మీరా విజయలక్ష్మి, నాగలక్ష్మి, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉప్పునూతల సురేష్ ఎన్నిక

విశ్వంభర, జనగాం జిల్లా:- దేవరుప్పుల మండలం రామరాజుపల్లి గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు రామరాజుపల్లి గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన యువ నాయకుడు ఉప్పునూతల సురేష్ ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేసి ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, ధర్మారెడ్డి, దావెరా అనిల్ కుమార్, బోనగిరి యాకస్వామి, రుద్రోజు భాస్కర చారి, ఒడపల్లి రవి, బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల వెంకన్న, దౌపాటి రవి, దౌపాటి నరసయ్య, పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



విశ్వంభర, మహబూబాబాద్ జిల్లా: లక్ష్మ తండా గ్రామపంచాయతీలో ( పర్వతగిరి గ్రామం ) గత మూడు రోజుల నుండి అనగా 7, 8,9 వ తేదీలలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కొరకై లక్ష్మతండా గ్రామపంచాయతీ లోని ప్రజలు చాలా భక్తి శ్రద్ధలతో మూడు రోజులపాటు లక్ష్మ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గూగులోతు ఈశ్వరి రవి నాయక్ , గ్రామపంచాయతీలోని ప్రజలు, భక్తుల , ముగ్గురు పురోహితుల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా శంకర్ నాయక్, మాట్లాడుతూ మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ముందు లక్ష్మ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు ఈశ్వరి రవి నాయక్ గ్రామపంచాయతీ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీనీ ఈ గ్రామస్తులకు తన సొంత పైసలతో హనుమాన్ విగ్రహాన్ని ఇప్పిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చారు అని గుర్తు చేశారు. మరియు విగ్రహ ప్రతిష్టాపన కొరకు వచ్చిన పూజారులు , ( పురోహితులు) , గ్రామస్తుల భక్తులు, సర్పంచ్ ఈశ్వరి రవి నాయక్ మాట్లాడుతూ హనుమాన్ విగ్రహం ప్రతిష్టాపన చేసుకోవడం , గ్రామస్తులకు చాలా సంతోషకరమైన విషయమని, చాలా గొప్ప విషయమని , వారు అన్నారు . అనంతరం విగ్రహ ప్రతిష్టాపన కొరకు గ్రామస్తులు, భూఖ్య బుజ్జి దల్ సింగ్, ఒక గుంట భూమి , బానోతు లక్ష్మణ్ నాయక్ అరగంట భూమిని దాతగా ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

ఉపాధి కోసం

# ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారితో జాగ్రత్త

విశ్వంభర, నిజామాబాద్ జిల్లా :-ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని నిజామాబాద్? సీపీ సాయిచైతన్య సూచించారు. ఈ మేరకు శనివారం సీపీ ప్రకటన విడుదల చేశారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని సీపీ సాయిచైతన్య సూచించారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు లేదా ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేసే వారి పట్ల ఇంటి ఓనర్లు, దుకాణాల యజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు శనివారం సీపీ ప్రకటన విడుదల చేశారు. వారి పూర్తివివరాలు తెలుసుకున్నాకే..ఉపాధి కోసం వచ్చే వ్యక్తుల పేరు, శాశ్వత చిరునామా, ఆధార్ కార్డు ప్రతులు, మొబైల్ నంబర్లు, కుటుంబ వివరాలు, పనిచేసే స్థలం, వచ్చిన తేదీ వంటి పూర్తివివరాలు తీసుకున్నాకే వారిని పనిలో పెట్టుకోవాలని సీపీ సూచించారు. అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా వారి వివరాలు నమోదు చేయించాలని తెలిపారు. అద్దె ఇళ్లలో నివసించే వారు, నిర్మాణ పనుల్లో పనిచేసే కార్మికులు, హోటళ్లు, లాడ్జీలు, పరిశ్రమలు ఇతర వ్యాపార సంస్థల్లో పనిచేసే వారి వివరా లను యాజమాన్యాలు నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.ఎవరైనా అనుమానా స్పదంగా కనిపించినా, వారి ప్రవర్తనలో మార్పు లు గమనించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

# డిప్యూటీ మేయర్ మసూద్ వీడ్కోలు సన్మానం



విశ్వంభర, ఉమ్మడి వరంగల్ జిల్లా: వరంగల్ లోని 36 వ డివిజన్ కార్పొరేటర్ జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ మేయర్ రిజ్వాన సమీం మసూద్ ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియడం తో 36 వ డివిజన్ లో వారు గత 5 సంవత్సరాల కాలంలో చింతల్ , జ్యోతి బసు నగర్ , ఆర్ ఎస్ నగర్ లో వేసిన రోడ్లను మోరీలను మరియు 36 వ డివిజన్ ప్రజలకు మంచినీరు మిషన్ భగీరథ ద్వారా అందించి పుప్పాల గుట్ట లో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం ఇలాంటి పనులు ఇంకా ఎన్నో గుర్తించి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ 36 వ డివిజన్ లోని చింతల్ మరియు జ్యోతి బసు నగర్,చంద్రవదన్ కాలనీ, ఆర్ ఎస్ నగర్ యూత్ నాయకులు అందరూ కలసి సయ్యద్ మసూద్ ని చింతల్ కు ఆహ్వానించి వారికి తేనీటి విందు ఏర్పాటు చేసి వారికి పూల బోకెను ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సన్మానాన్ని ఉద్దేశించి మసూద్ మాట్లాడుతూ మేము ఈ 5 సంవత్సరాల కాలంలో చేసిన పనులను గుర్తించి మమ్ముల్ని ఆహ్వానించి సన్మానించిన 36 వ డివిజన్ లోని యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, 36 వ డివిజన్ లోని ఒక్కరిద్దరూ వ్యక్తులు కావాలని వారి స్వలాభాల కోసం మాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారి నోటికి వచ్చినట్టు ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము చేసిన కార్యక్రమాలు 36 వ డివిజన్ లోని ప్రజలకు తెలుసు అని వారన్నారు. ఈ కార్యక్రమం లో జ్యోతి బసు నగర్ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు గడల రమేష్ మరియు యూత్ నాయకులు గారే అనిల్, గారే వెంకటేష్,నాగరాజు, కార్తీక్, విజయ్, దుశీబు, గారే శ్రీకాంత్, వెంకటేష్,శివ,యూసఫ్, హరీఫ్ మరియు మరో 30 మంది యూత్ నాయకులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణకొత్తపల్లిలో సీసీ కెమెరాలు ఏర్పాటు



విశ్వంభర, నెల్లికుదురు: మండలం బ్రాహ్మణ కొత్తపల్లి ని పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు సర్పంచి డా.చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. శనివారం వార్డు సభ్యులు గ్రామస్తులతో కలిసి సర్పంచి మాట్లాడుతూ ప్రస్తుతం మెయిన్ రోడ్డుపై నిఘా నేత్రాలను ఏర్పాటు చేశామని, గ్రామంలో సైతం మరో ఏడు చోట్ల సీసీ కెమెరాలను బిగించనున్నట్లు చెప్పారు.నిఘా నేత్రాలు నిరంతరం గ్రామాన్ని పైపుల నుంచి కాపాడుతాయన్నారు.గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరించినా,అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన,చోరీలు జరిగిన సీసీ కెమెరాలు బంధించి ఫుటేజ్ ద్వారా చూపిస్తాయన్నారు.రహదారిపై ఆక్సిడెంట్లు జరిగి తప్పించుకోవాలని చూసినా నిఘా నేత్రాల ఫుటేజ్ ద్వారా గుర్తించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లు మురళి,జెల్ల పరుశరాములు,నాయకులు షేక్ అజీమ్,వేములకొండ ఉమేష్,కారం ప్రశాంత్, తాళ్ల రాంరెడ్డి,బొమ్మనబోయిన వీరన్న,బొల్లు అశోక్, జెల్ల సోమయ్య,బెజ్జం రవి, పిడుగు యాదగిరి, గుగులోతు సర్వన్, ఆశోద ప్రవీణ్,విష్ణు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ వీరేశం



విశ్వంభర, రామన్నపేట: మండల కేంద్రానికి చెందిన కొమ్ము విజయలక్ష్మి కుమారుడి వివాహ వేడుకలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బంగారుగల్ల శంకరమ్మ కుమారుడి వివాహానికి, రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కొంగరి జంగయ్య కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# విలేఖరికి శుభాకాంక్షలు తెలిపిన కొండా సురేఖ



విశ్వంభర, ఉమ్మడి వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లా వీత్రీ న్యూస్ ఛానల్ స్టాఫ్ రిపోర్టర్ రాజేష్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతులు గీసుకొండ మండలం వంచనగిరి కొండగిరి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ సందర్శనకు వచ్చిన మంత్రి కొండ సురేఖ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి రాజేష్ రాధిక దంపతులకు పట్టు వస్త్రాలను అందజేశారు.

# రైస్ మిల్లర్లకు వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలి

## తహశీల్దార్ ప్రభుదాస్



విశ్వంభర, పెద్ద శంకరంపేట :- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరించిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని పెద్ద శంకరంపేటతహశీల్దార్ ప్రభుదాస్ పేర్కొన్నారు. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివయ్య పల్లి గ్రామ శివారులోని వెంకటేశ్వర రైస్ మిల్ లో వరి ధాన్యం తనిఖీ చేశారు. రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే దించుకోవడంతోపాటు మళ్లీ వెంటనే లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించాలని రైస్ మిల్లర్లకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులు రైస్ మిల్లర్ల యజమానులు. జాగ్రత్తగా తీసుకోవాలన్నారు..

# భద్రాద్రి సన్నిధిలో నిజాయితీకి నిదర్శనం

## పోగొట్టుకున్న రూ.3.50 లక్షల విలువైన బంగారు బ్రాస్లెట్‌ను భక్తునికి అప్పగించిన దేవస్థానం అధికారులు



విశ్వంభర, భద్రాచలం:- భక్తుల ప్రశంసలు అందుకున్న వెంకటేశ్వర్లు, జి. వెంకటేశ్వరరావు భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారి సన్నిధిలో మరోసారి మానవత్వం, విశ్వాసం, నిజాయితీ ప్రతిఫలించింది. దర్శనార్థం వచ్చిన ఓ భక్తుడు పోగొట్టుకున్న లక్షల రూపాయల విలువైన బంగారు బ్రాస్లెట్‌ను మరో భక్తుడు నిజాయితీగా దేవస్థానం అధికారులకు అప్పగించగా, అధికారులు దానిని అసలు యజమానికి క్షేమంగా అందజేశారు. ఈ ఘటన ఆలయ పరిసరాల్లో భక్తుల ప్రశంసలు అందుకోవడంతో పాటు "భద్రాద్రి క్షేత్ర మహిమ ఇదే" అంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. శనివారం రాజమండ్రి నుంచి కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనానికి వచ్చిన వీర బ్రహ్మానంద స్వామి అనే భక్తుడు ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకుంటున్న సమయంలో తన చేతికి ధరించిన బంగారు బ్రాస్లెట్‌ను అనుకోకుండా పోగొట్టుకున్నారు. దర్శనం అనంతరం బయటకు వచ్చిన తర్వాత చేతికి ఉన్న బ్రాస్లెట్ కనిపించకపోవడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన దేవస్థానం అధికారులను సంప్రదించి జరిగిన విషయాన్ని వివరించారు. బ్రాస్లెట్ ప్రత్యేక ఆకృతిలో ఉండటంతో పాటు దాని విలువ సుమారు రూ. 3.50 లక్షలు ఉంటుందని తెలిపారు. విలువైన ఆభరణం పోగొట్టుకోవడంతో వీర బ్రహ్మానంద స్వామి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదే సమయంలో కొత్తగూడెంకు చెందిన వెంకటేశ్వర్లు అనే భక్తుడికి ఆలయ ప్రాంగణంలో బంగారు బ్రాస్లెట్ కనిపించింది. ఆభరణం విలువైనదని గుర్తించిన ఆయన ఎలాంటి ఆశలు పెట్టుకోకుండా వెంటనే భద్రాచలం కు చెందిన జి. వెంకటేశ్వరరావు సహకారంతో దేవస్థానం అధికారులను సంప్రదించారు. అనంతరం ఆ బంగారు బ్రాస్లెట్‌ను అధికారులకు అప్పగించారు. వారి నిజాయితీని అక్కడున్న భక్తులు అభినందించారు.

# లక్ష్మాపూర్‌లో ఘనంగా బండ్ల ఊరేగింపు



విశ్వంభర, పెద్ద శంకరంపేట:- మండల పరిధిలోని మక్త మాణిక్య ప్రభు మందిరం ఆలయ వార్షికోత్సవ జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా శకట బ్రాహ్మణోత్సవం( బండ్ల) ఊరేగింపు నిర్వహించారు. ఎద్దుల పండ్లను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి భాజా భజంత్రీలతో ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు కనుల పండుగ నిర్వహించారు. భాజా భజంతులతో యువత ప్రత్యేక నృత్యాలు చేస్తూ బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు. తదితర పరిసర గ్రామాల ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలను కాపాడుకోవాలి

## ఈఈ రవీందర్ కిషన్



విశ్వంభర, పెద్ద శంకరంపేట:- గ్రామీణ ప్రాంతాలలో రైతులు చెరువులు కుంటలను కాపాడుకోవాలని నీటిపారుదల శాఖ ఈ ఈ రవీందర్ కిషన్ పేట తాసిల్దార్ ప్రభుదాస్ లు పేర్కొన్నారు. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మాడిచెట్టు పల్లి విక్టియ చెరువు వద్ద రైతు వారోత్సవాల్లో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. చెరువులు కుంటల వద్ద అక్రమ కబ్జాలను నిరోధించాలని పేర్కొన్నారు. కుంటలు చెరువులలో నీటి సంరక్షణను పెంపొందించుకోవాలని తద్వారా మంచి పంటలు పండించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డిఈ స్వప్న. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెరుమాండ్ల గౌడ్. సర్పంచ్ గాజు కుమార్. మండల కాంగ్రెస్ నాయకులు నారా గౌడ్ నీటిపారుదల శాఖ ఏ ఈ నరేష్ . ఏఈఓ అఖిల్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు..

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ రెడ్డి



విశ్వంభర, పెద్ద శంకరంపేట :- పేదల సొంతింటి కల నెరవేర్చడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో లబ్ధిదారులు గృహప్రవేశాలు ఎంతో ఆర్భాటంగా చేసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశా వేడుకల్లో పాల్గొన్నారు. పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పిట్ల లావణ్య-నాగయ్య దంపతుల నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో ఆయన పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, గ్రామ సర్పంచ్ సంజీవులు,ఉప సర్పంచ్ నర్సింలు,భూమయ్య సర్పంచ్, శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,క్రిష్ణ ముదిరాజ్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో వాసవీ క్లబ్స్ ముందంజలో నిలవాలి

## టీ.జీ. వెంకటేష్



విశ్వంభర, భద్రాచలం:-అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ డిస్ట్రిక్ట్ ఎ106గా జిల్లా గవర్నర్ చారుగుళ్ళ శ్రీనివాస్, క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి అడ్మినిస్ట్రేషన్ చింతల వినోద్ కుమార్, క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి సర్వీసెస్ రేపాక ధనుంజయ రాజా మనోహర్, క్యాబినెట్ కోశాధికారి ఉడతా నగేష్ కుమార్ మరియు క్యాబినెట్ సభ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త, దాతృత్వ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చే ప్రముఖ సామాజిక సేవకుడు శ్రీ టి.జి. వెంకటేష్ గారిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్ర స్థాయిలో వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు, విద్యా సహాయం, వైద్య సేవలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు మరియు యువతకు మార్గదర్శకత్వం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమాజ సేవ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందించడం ద్వారా నిజమైన మానవత్వం ప్రతిఫలిస్తుందని శ్రీ టి.జి. వెంకటేష్ గారు పేర్కొన్నారు. వాసవీ క్లబ్స్ సభ్యులు సేవా దృక్పథంతో సమాజంలో ముందుకు సాగుతూ అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సేవా కార్యక్రమాలు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా గ్రామీణ, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల వరకు విస్తరించాలని సూచించారు. టి.జి. వెంకటేష్ గారు వాసవీ క్లబ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సేవా సంస్థలు ముందుకు రావాలని అన్నారు. సేవా భావంతో చేసే ప్రతి చిన్న సహాయం కూడా సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ డిస్ట్రిక్ట్ ఎ106గా కు చెందిన పలువురు క్యాబినెట్ సభ్యులు, జోన్ చైర్మన్లు, క్లబ్ అధ్యక్షులు, సేవా కార్యకర్తలు, ప్రముఖ వ్యాపారవేత్తలు మరియు సామాజిక సేవకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సభ్యులు సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొని సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సంకల్పించారు.

# మునిగలవీడు ఎస్సీ కాలనీ బోరుకు మరమ్మతు



విశ్వంభర, నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు ఎస్సీ కాలనీకి నీరు సరఫరా చేసే బోరు గత పది నెలలుగా పాడైపోయి రిపేరుకు నోచుకోలేదు.గ్రామ సర్పంచి బొల్లికొండ చైతన్య నాగరాజు సంబంధిత బోరు మోటారు,స్టార్టర్ రిపేర్ చేయించి శనివారం బిగింప చేశారు. బోరు నీరు పడడంతో కాలనీవాసులు తమ నీటి తిప్పలు తీరిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చైతన్య మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలు గుర్తించి సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామీణ విద్యాభివృద్ధికి ప్రైవేట్ పాఠశాలలు దోహదం చేయాలి

## ఎమ్మెల్యే కాలే యాదయ్య



విశ్వంభర, షాబాద్ :- విద్యే పిల్లల జీవితాలను మార్చే గొప్ప ఆయుధమని, ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత పాఠశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులపై కూడా ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మాగ్నెట్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ టైగర్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ పాఠశాలను సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, స్కూల్ కరస్పాండెంట్ వాజిద్, డైరెక్టర్ వినోద్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పిల్లలకు నగర స్థాయి విద్యా అవకాశాలు కల్పించే దిశగా మాగ్నెట్ స్కూల్ ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే పాఠశాలల ప్రధాన బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు. స్కూల్ కరస్పాండెంట్ వాజిద్, డైరెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆధునిక బోధనా విధానాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అశోక్, ప్రభాకర్‌రెడ్డి, సబితా గోవర్ధన్ రెడ్డి, సందీప్‌గౌడ్, వెంటయ్య, రాజు, నర్సింహులు, పాఠశాల డైరెక్టర్లు విజయలక్ష్మి, మల్లేష్, అనిష్, ఆమిత్ పాషా, వినీత, ప్రిన్సిపాల్ ఆనంద్, ఉపసర్పంచ్ రాహుల్‌గుప్తా, నాయకులు రవీందర్, మహేందర్‌గౌడ్, యాదయ్య, సుబాష్‌రెడ్డి, స్వామి, వెంకట్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనలో క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలు



విశ్వంభర, కుత్బుల్లాపూర్ : నియోజకవర్గం లోని గాజులరామారంలో సి ఒన్ చర్చి లో క్రిస్టియన్ మైనార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రివైవల్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రైస్తవ మతానికి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారని అలాగే క్రైస్తవ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు మద్దతు తెలుపుతూ ఉందని అన్నారు. గతంలో అసెంబ్లీ, లోక్ సభ , మున్సిపల్, కంటోన్మెంట్ జూబ్లీహిల్స్ ఎన్నికలలో క్రైస్తవ మతం కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి వారిని గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రికి, బట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ మత మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్లు అందిస్తున్నారని, క్రిస్మస్ వేడుకలు జరుపుకునేందుకు నిధులను అందజేస్తున్నారని, ప్రత్యేకంగా హెచ్ ఎం డి ఏ లో క్రైస్తవ స్మశాన వాటిక కొరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాబట్టి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పరిపాలన లోనే మాకు స్మశానవాటికను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రెవరెండ్ గౌడి శేఖర్ ,సెక్రటరీ బిషప్ శామ్యూల్ ,ట్రెజరర్ పాస్టర్ దయానిధి , కోఆర్డినేటర్ రవికుమార్, వివిధ కాలనీల నుండి చర్చి పాస్టర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



విశ్వంభర, నిజామాబాద్ :-ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పద్మావతి గోదాసమేత వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహం ప్రతిష్ఠాపన మహోత్సవంలో శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్యే .భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ.. ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ఆకాంక్షిం చారు. ఆలయ అభివృద్ధికి గ్రామాభివృద్ధికి తనవంతుగా సహాయస హకా రాలు ఉంటాయని స్పష్టం చేశారు. ధర్పల్లి మున్నూరు కాపు కల్యాణ మండపంలో వివాహానికి హాజరైన ఎమ్మెల్యే అంతకు ముందు ధర్పల్లి మున్నూరుకాపు కల్యాణ మండపంలో జిన్నా లచ్చారెడ్డి కుమారుడి వివాహానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వైవాహిక జీవితం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ధర్పల్లి మండల అధ్యక్షులు ఆర్మూర్ బాల్ రాజు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, పొలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్,ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలను వదిలి అదృశ్యమైన మహిళ

విశ్వంభర, మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామానికి చెందిన నార రవికాంత్ (31) భార్య మాధురి అదృశ్యమైన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, దంపతులకు పదేళ్ల క్రితం వివాహం కాగా, ఒక కుమార్తె, ఒక కుమారుడు సంతానంగా ఉన్నారు. తేదీ 08-05-2026 రాత్రి కుటుంబ సభ్యులంతా ఇంట్లో భోజనం చేసి నిద్రించగా, అర్ధరాత్రి సమయంలో మాధురి కనిపించకపోవడంతో భర్త రవికాంత్ ఆందోళనకు గురయ్యాడు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మహాదేవపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే, మాధురి అదృశ్యంపై గ్రామంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యక్తిగత పరిచయాల నేపథ్యంలో వెళ్లి ఉండొచ్చన్న కోణంలోనూ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# వధూవరులను ఆశీర్వదించిన టిఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



విశ్వంభర, బషీర్ బాగ్: ఎస్. నరసింహారావు కుమారుడు మాధవ్, అక్షితల వివాహ వేడుక సందర్భంగా. టిఎన్‌జిఓఎస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టిఎన్‌జిఓఎస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ సెంట్రల్ ఫోరం ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్ వధూవరులకు పుష్ప గుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రామ్‌చందర్, బాలాజీ గౌస్వామి, పురుషోత్తం, శ్రీనివాస్ గౌడ్, బాబు, రమేష్ లు వివాహ శుభాకాంక్షలు తెలిపారు .

# ఉపాధి హామీ కూలీ రూ.600 చెల్లించాలి

## వ్యవసాయ కార్మిక సంఘం



విశ్వంభర, నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనుల క్షేత్రాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎండి యాకూబ్, ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సైదులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షరతులు లేకుండాఉపాధి హామీని కొనసాగించాలని, రోజుకు రూ. 600 చొప్పున వేతనం చెల్లించాలని, వేసవిలో 4గంటలు పనిచేయాలనే నిబంధన తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాలు పోరాడి సాధించిన ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వీబీ రాంజీ చట్టంగా పేరు మార్చడం ఉపసంహరించుకోవాలన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు నాగరాజు, ఐలయ్య, ఎల్లయ్య, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, నీలమ్మ,ఎల్లమ్మ,మంగమ్మ, పూలమ్మ, సంగీత,అనసూర్య,చంద్రయ్య,వీరఝాన్సీ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## సీఎస్ రామకృష్ణా రావు

### వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సూర్యాపేట జిల్లా కలెక్టర్



విశ్వంభర, సూర్యాపేట: ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాలు, విద్యా, డిఆర్డీఓ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పౌర సరఫరాలు, విద్యా, డిఆర్డీఓ తదితర అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయ వంతం చేయాలన్నారు. సెన్సెస్ పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణా సమావేశాలు నిర్వహించి సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఓ సన్యాసయ, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి



విశ్వంభర, పెద్ద శంకరంపేట:- రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పనిచేస్తూ ఉంటుందని, రైతు పండించిన పంటకు మద్దతు ధర, సమయానికి నీరు అందించడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారము కార్యక్రమం లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామం లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారము సందర్భంగా నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ, నారాయణఖేడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయకట్ట సమీపంలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సంస్కృతి భవన్‌లో మెగా రక్తదాన శిబిరం

## పాల్గొన్న గవర్నర్ శివప్రతాప్ శుక్ల



విశ్వంభర, హైదరాబాద్ : ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవశీ సందర్భంగా ఖైరతబాద్ లోని సంస్కృతి భవన్ లో రెడ్ క్రాస్-తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాతలే నిజమైన సామాజిక సేవకులు అని అన్నారు. రక్తదానం చేసిన వారికీ ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ, సీఈఓ శ్రీరాములు, మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చేపూరి శంకర్, విద్యానగర్ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ పిచ్చిరెడ్డి సామాజిక సేవకులు సురేందర్ పోలీసు సిబ్బంది, రెడ్ క్రాస్ వైద్య సిబ్బంది రామసుబ్బారెడ్డి, పిఆర్ఓ ప్రశాంత్, షేక్ మక్బూల్, బొల్లు రామలింగం,శ్రీశైలం రత్న శ్రీకాంత్ రక్తదాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం



విశ్వంభర హనుమకొండ జిల్లా :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని కుమ్మరిగూడెం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన జన్ను రాధా ,క్రాంతి నూతన ఇందిరమ్మ ఇళ్లలో గృహ ప్రవేశం నిర్వహించగా, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ, పట్టణ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. గృహం అనేది ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం, స్థిరత్వానికి ప్రతీక అని, అలాంటి స్వంతింటి కల నెరవేర్చడంలో ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి, 45వ డివిజన్ అధ్యక్షులు సాధనాథం గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు మాతంగి రవి, దాడబోయిన రాజు యాదవ్, నక్కల యాదగిరి యాదవ్, నర్మెట చిన్ని, నర్మెట రాజు, దామెరూప్పల సాంబయ్య, ఆరూరి సురేష్ , ఆరూరి పరమేష్,నర్మెట దయాకర్,జన్ను ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# మోదీ బహిరంగ సభను విజయవంతం చేయండి



విశ్వంభర, చింతపల్లి:- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ఆదివారం నాడు జరిగే ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కేతావత్ లాలూ నాయక్ పిలుపునిచ్చారు. నేడు జరిగే బహిరంగ సభకు ప్రపంచం మొత్తం మెచ్చిన నాయకుడు మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు, మేధావులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి ప్రధాని ప్రాధాన్యత కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. పరేడ్ గ్రౌండ్స్ వేదికగా మోదీ రాష్ట్ర ప్రజలకు దిశా నిర్దేశం చేయబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సముద్రాల నగేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు వెన్నం శేఖర్, గొడుగు శ్రీను, కట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



విశ్వంభర, సూర్యాపేట: 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. https://se.census.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టంచేశారు. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు.దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఒక్క రోజే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



విశ్వంభర, కేసముద్రం: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు లక్ష్మీ నగర్ కి చెందిన తుర్క రాధమ్మ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం వేడుకల్లో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప్పసర్పంచ్ బానోత్ వెంకన్న,జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, కౌన్సిలరులు ధారావత్ కిషోర్, వీరేష్ యాదవ్,బండి సుజాత ప్రభాకర్,శ్రీరామ్ కిరణ్,వెంకన్న, స్థానికులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి తనిఖీలు

## లాడ్జిల విస్తృత తనిఖీలు చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు




విశ్వంభర, సూర్యాపేట: అసాంఘిక కార్యకలాపాలు అనుమానత వ్యక్తులు, కొత్త వ్యక్తుల కదలికలు నిర్మూలన, నేరాల నిర్మూలనలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి సూర్యాపేట పట్టణ పోలీసులు లాడ్జీల నందు తనిఖీలు నిర్వహించి స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.. దీనిలో భాగంగా పట్టణంలో గల అన్ని లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీలు చేసి అందులో ఆశ్రయం తీసుకున్న వ్యక్తుల ఆధారాలను తనిఖీ చేశారు గతంలో ఏమైనా నేరాలకు పాల్పడిన చరిత్ర ఉందా అని ఆరా తీశారు. ఇలాంటి స్పెషల్ డ్రైవర్ నిర్వహించడం వల్ల కొత్త వ్యక్తుల కదలికలను నిర్మూలించవచ్చునని డిఎస్పి ప్రసన్న తెలిపారు. గుర్తింపు లేనటువంటి వ్యక్తులకు లాడ్జిలలో ఆశ్రమం ఇవ్వకూడదని రూములు ఇవ్వకూడదని యజమానులకు సూచించారు. ఎక్కువ రోజులు ఒకే వ్యక్తికి లాడ్జి ఇవ్వకూడదని ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. లాడ్జిలను హోటల్స్ ను ఆశ్రయంగా చేసుకొని నేరాలకు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదని గుర్తు చేశారు.

# ఘనంగా శ్రీ సిద్ది వందేగురు పరంపర యాగం



విశ్వంభర, కూకట్పల్లి: వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీ సిద్ధి వందే గురుపరంపర యాగము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు ఈ యాగానికి పాల్గొని ఓం శ్రీ మాత్రేయ అమ్మవారి పూజా కుంకుమార్చన లో భక్తులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు నవదీప్ తండ్రి రామారావు నాయుడు హాజరయ్యారు. అనంతరం అన్నసమారాధనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు మీలా పాండు గుప్తా, రవీందర్, పదీప్, ప్రభాకర్, రాజేష్, స్వామి, మాధవ్, దేవిక, పద్మావతి, నజిత, లక్ష్మి,సుమిత్ర, వరలక్ష్మి, కవిత, రజినీ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో వైద్యం అందించాలి

## బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్




విశ్వంభర, దిల్సుఖ్ నగర్ :మానవతా దృక్పథంతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి అని బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం చైతన్యపురిలోనీ అవని అనురాగ్ హాస్పిటల్ రిహాబిలిటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నేతలు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వేత్తగా , అభ్యుదయభావాలు కలిగిన అందొజు శంకర్ చారి నీ అభినందిస్తూ డా. రాజు డా. రామ్ మనోహర్ , డా. అనురాగ్ , డా. కీర్తి ల సహకారంతో అవని అనురాగ్ హాస్పిటల్ రిహాబిలిటేషన్ ప్రారంభోత్సవం చేయడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి అందరికి అందుబాటులో ఉండేవిధంగా హాస్పిటల్ ను మానవత దృక్పథంతో నడిపించాలని వారు అన్నారు. అందరికి సరైన మంచి వైద్యం కల్పించి మంచి పేరు తీసుకొని రావాలని అంచలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. హాస్పిటల్ యజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



విశ్వంభర, సిద్దిపేట: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని రజక న్యాయవాదుల అసోసియేషన్ సభ్యులు సూచించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రజక న్యాయవాదుల అసోసియేషన్ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శనివారం ఘనంగా సన్మానించారు. పదో తరగతిలో 584, 583, 562మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు ఇంటర్‌లో 465, 461, 435 మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నరాజ్ పండరి, భూంపల్లి శ్రీహరి, కోడూరు రాము, రమేశ్, భానుప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన కారు .. ట్రాక్టర్ లోని వ్యక్తి మృతి



విశ్వంభర, జనగామ జిల్లా:- దేవరుప్పుల మండలం, బంజర గ్రామానికి జోగు సోమయ్య కుమారుని పెళ్లి మే 9న ఉండగా సోమయ్య,బోరెల్లి మునయ్య ఇద్దరు కలిసి ట్రాక్టర్ లో సామాన్లను నిన్న సాయంత్రం శుక్రవారం సింగరాజుపల్లి ఫంక్షన్ హాల్ కు తరలిస్తుండగా సింగరాజుపల్లి ప్రధాన రహదారి దుర్గమ్మ గుడి దగ్గరికి రాగా జనగామ నుండి సూర్యాపేట వైపు వెళ్తున్న బెలోనో కారు నడుపుతున్న వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ట్రాక్టర్ ను వెనక నుండి ఢీ కొట్టగా ట్రాక్టర్ ట్రాలీ బోర్ల పడి అందులో కూర్చున్న సోమయ్య తలకు దెబ్బలు తగలగా,డ్రైవర్ జిగిరి మల్లయ్యకు,పక్కన కూర్చున్న మునయ్యకు కూడా దెబ్బలు తగలగా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే సోమయ్య మరణించాడని ఆసుపత్రి వైద్యుడు తెలుపగా పెళ్లి ఇంట్లో విషాదం నెలకొంది కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు గ్రామంలో విషాదం చాయలుఅములుకన్నాయి.కారు నడుపుతూ వ్యక్తి నల్ల లక్ష్మిపతి అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగింది కావున అతనిపై పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆమె భార్య జోగు దుర్గమ్మ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు.అందులో భాగంగానే సంఘటన స్థలానికి చేరుకున్న వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య,పాలకుర్తి సీఐ జానకీ రాంరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి యాక్సిడెంట్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా విశ్వంభర V3 NEWS

# హెడ్ కానిస్టేబుల్ కూతురు ఐఎఫ్ఎస్‌కు ఎంపిక

తండ్రి, కూతురును సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ కె.నరసింహ



విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా సూర్యాపేట రూరల్ సర్కిల్ కార్యాలయం నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ చల్లా యాదగిరి కూతురు యామిని ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ కు ఎంపికైనది. ఈ సందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నర్సింహ హెడ్ కానిస్టేబుల్ యాదగిరిని, సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ కూతురు యామిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖ నందు విధులు నిర్వర్తిస్తూ సిబ్బంది ఎలాంటి పని ఒత్తిడి ఉన్న కుటుంబాలకు సమయాన్ని కేటాయించి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేస్తున్నారని ఎస్పీ అభినందించారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ కు ఎంపికైన యామిని ని పరీక్షలకు సన్నద్ధమైన విధానాన్ని, శిక్షణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని, మరిన్ని ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ యాదగిరిని కూతురు సమక్షంలో సన్మానించి మంచి లక్ష్యాన్ని సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచావని అభినందించారు. పోలీస్ సిబ్బంది వారి కుటుంబాలకు సమయాన్ని కేటాయించి పిల్లల చదువులు వారి లక్ష్యాలలో దిశా నిర్దేశం చేస్తూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం నందు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంక్షేమ అర్ఎస్ఐ సాయిరాం, సిబ్బంది ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



విశ్వంభర, వలిగొండ:-యాదాద్రిభువనగిరి భువనగిరి జిల్లా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి చెందిన చిత్ర కంటి నరేష్ భార్య అయిన ఎడవెల్లి వాణికీ ఒక లక్ష రూపాయలు చెక్ గ్రామ సర్పంచ్ చమడాల అనిత నర్సింగ్ యాదవ్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి మరియు ఉపసర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు బూడిద స్వామి, పోలేపల్లి ప్రభాకర్, ఉక్కుర్తి పద్మ నరసింహ, నిమ్మల వెంకటేశం, ఎడవల్లి పోచమ్మ రమేష్,మాజీ ఎంపీటీసీ ఎడవల్లి సత్తమ్మ యాదయ్య, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గంజి అశోక్ ,కల్మూరి చంద్రయ్య, బూడిద బుచ్చయ్య, రవ్వ నరేందర్, బత్తేపు శేఖర్, బత్తెపు శ్రీను, దుడ్డు అంజయ్య, ఎడవల్లి రవీందర్, చిత్ర కంటి నరసింహ, ఇంజమురు శేఖర్, బుంగమట్ల వెంకటేష్, ఎడవెల్లి నరేష్, ఎడవల్లి గోపయ్య, తదితరులు పాల్గొని బాధితులకు చెక్కుఅందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# యంసిఈయంఈలో ఆఫీసర్ క్యాడెట్లకు పురస్కారాలు



విశ్వంభర, సికింద్రాబాద్: క్యాడెట్స్ ట్రైనింగ్ వింగ్ (జుఔ)లో శిక్షణ పొందుతున్న టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ ుజుూ-47 కోర్సుకు చెందిన 22 మంది ఆఫీసర్ క్యాడెట్ల పురస్కారాల ప్రదానోత్సవం 08 మే 2026న సికింద్రాబాద్‌లోని మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ , మెకానికల్ ఇంజనీరింగ్ లో జరిగింది. యంసిఈయంఈ కమాండెంట్ మరియు కార్ప్స్ ఆఫ్ ఈయంఈ కల్నల్ కమాండెంట్ అయిన లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నీ, ఏవీయస్ ఎం , వియస్యం , విద్యాభ్యాసం, క్రీడలు, శారీరక శిక్షణ, బహిరంగ శిక్షణ, ఆయుధ శిక్షణ మరియు డ్రిల్‌లో ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు పతకాలు మరియు విశిష్టతలను ప్రదానం చేశారు.వింగ్ క్యాడెట్ కెప్టెన్ రాహుల్ కుమార్‌కు జీఓసీ-ఇన్-సీ ఏఆర్‌ట్రాక్ బంగారు పతకం, వింగ్ క్యాడెట్ అడ్జటెంట్ ఆయుష్ సింగ్ బిష్ట్‌కు జీఓసీ-ఇన్-సీ ఏఆర్‌ట్రాక్ వెండి పతకం, మరియు వింగ్ క్యాడెట్ క్వార్టర్ మాస్టర్ శివం యాదవ్‌కు జీఓసీ-ఇన్-సీ ఏఆర్‌ట్రాక్ కాంస్య పతకం ప్రదానం చేయబడ్డాయి. అర్జున్ ప్లాటూన్ "ది అపాచెస్"కు స్ప్రింగ్ టర్మ్ 2026 కొరకు జీఓసీ-ఇన్-సీ ఏఆర్‌ట్రాక్ బ్యానర్‌ను అందజేశారు. గౌరవంతో, అంకితభావంతో దేశానికి సేవ చేస్తూ "కర్మ హి ధర్మం" అనే నినాదాన్ని నిలబెట్టుకోవాలని, వృత్తిపరమైన సామర్థ్యం, ??నిబద్ధత, నిజాయితీ మరియు జీవితకాల అభ్యాసాన్ని తమలో మూర్తీభవించాలని జనరల్ ఆఫీసర్ క్యాడెట్లకు ఉద్బోధించారు. అనంతరం, ఆఫీసర్ క్యాడెట్ల సృజనాత్మక ప్రతిభను ప్రదర్శిస్తున్న కళలు మరియు ఫోటోగ్రఫీ ప్రదర్శనను సందర్శించి, వారి గర్వపడే తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.

## ప్రతి మహిళలో అమ్మను చూసుకుంటా

సిఐ శివశంకర్



విశ్వంభర, అనంతగిరి: ప్రతి మహిళలో అమ్మను చూసే మనసు గుణం ఉన్న వ్యక్తి గా కోదాడ సి ఐ శివ శంకర్ ప్రశంసలు అందుకుంటున్నారు. అమ్మకు ఇచ్చే గౌరవమే మహిళకు ఆప్యాయత అని అన్నారు. ఖాకీలో మానవత్వం కలిగిన వ్యక్తిగా వృద్ధ తల్లిని అయన శనివారం పరామర్శించారు. పోలీసు కాదు ప్రజల కొడుకు అనే విధంగా కోదాడ సీఐ శివశంకర్‌కు ప్రశంసల వెల్లువలు వస్తున్నాయి. మాతృదినోత్సవం రోజున సీఐ శివశంకర్ భావోద్వేగ సందేశం అందించారు. మహిళల్లో అమ్మను చూస్తానని అన్నారు. ప్రజల కష్టాల్లో అండగా ఉంటూ ప్రతి మహిళను తల్లిలా గౌరవిస్తున్న సి ఐ గా పేరొందారు. ప్రతి మహిళలో తన తల్లినే చూసుకుంటున్న అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెబుతుంటారు కానీ ఆ మాటలను చేతల్లో చూపిస్తూ ప్రతి మహిళలో తన తల్లినే చూసుకుంటూ ముందుకు సాగుతున్నారు సీఐ శివశంకర్. మాతృదినోత్సవం సందర్భంగా ఆయన చూపిన ఆప్యాయత, మానవత్వం స్థానిక ప్రజలను భావోద్వేగానికి గురిచేసింది. అయన చూపిన ఆప్యాయత ఎంతోమందికి ఆదర్శంగా నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తుంది. కాకి దుస్తుల్లో ఉన్న కరుణామయుడు గా ఆయన్ను ప్రశంసించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో వసతులు లేక రోగుల ఇబ్బంది



విశ్వంభర, వలిగొండ:- మండల పరిధిలో వేములకొండ గ్రామానికి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదం జరిగి ఆరు నెలలు గడిచింది. చిన్న రూములో అరకొర వైద్యంతో ఇబ్బంది పడుతున్న రోగులు. ఇంతవరకు ఎమర్జెన్సీ గ్లూకోస్ ఇవ్వడానికి బెడ్స్ వసతిలేని పరిస్థితి చోటు చేసుకుంది. వెంటనే సంబంధిత కలెక్టర్, డి ఎం హెచ్ ఓ. సంబంధిత అధికారులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వసతులు కల్పించాలని గ్రామ ప్రజలు కోరారు.

## మోడల్ స్కూల్‌లో 11 నుంచి సమ్మర్ క్యాంప్

సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు



విశ్వంభర, నెల్లికుదురు: మండల కేంద్రం నెల్లికుదురులోని పీఎం శ్రీ టీజీ మోడల్ స్కూల్ లో ఈనెల 11 నుంచి 25 వ, తేదీ వరకు విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ జి ఉపేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ,తరగతి నుంచి 9వ,తరగతి వరకు 100 మంది విద్యార్థులకు క్యాంపులో అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మోడల్ స్కూల్ తో పాటు ప్రభుత్వ,జడ్పీ, ప్రైవేట్ హై స్కూల్స్ విద్యార్థుల సైతం క్యాంపుకు హాజరు కావచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు మే 10న(నేడు) మొబైల్ నెం. 9912503514 కు వాట్సాప్ ద్వారా సీట్లను రిజర్వ్ చేసుకోవాలని వివరించారు. క్యాంపు లోని విద్యార్థులకు ఉచితంగా స్నాక్స్ అందించబడతాయని పేర్కొన్నారు. సమ్మర్ క్యాంప్ లో కబడ్డీ, వాలీబాల్,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్,క్లాసికల్ డాన్స్,యోగ హెల్త్ ప్రాక్టీస్,ఫన్ లెర్నింగ్ యాక్టివిటీస్ లలో శిక్షణ ఇస్తారని తెలిపారు. వేసవి సెలవులను వృథాగా గడపకుండా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వివరాలకు సంబంధిత సెల్ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.

# గిరిజన విద్యాభివృద్ధికి కాకతీయ యూనివర్సిటీ అండదండలు



విశ్వంభర, వరంగల్ : గిరిజన సంక్షేమ శాఖ మరియు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడుతున్న గిరిజన బి.ఎడ్ కళాశాల విద్యా ప్రమాణాలు, శిక్షణా విధానం, విద్యార్థుల ప్రతిభ మరోసారి విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన మోడరేషన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న గిరిజన బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గ భవాని , అధ్యాపక బృందం, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కళాశాల అభివృద్ధికి అందిస్తున్న సహకారానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గ భవాని మాట్లాడుతూ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మార్గదర్శకత్వం, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల సహాయ సహకారాలు, అధ్యాపక బృందం సమిష్టి కృషితో కళాశాల విద్యా రంగంలో అద్భుత ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతోందని వివరించారు. గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దబడుతూ సమాజ సేవలో భాగస్వాములు అవుతున్నారని ఆమె పేర్కొన్నారు. కళాశాల స్థాపన లక్ష్యాలు, గిరిజన విద్యార్థులకు కల్పిస్తున్న ప్రత్యేక శిక్షణా అవకాశాలు, ప్రాక్టికల్ బోధన విధానాలు, బోధనా నైపుణ్యాల పెంపు కోసం చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థులు సాధిస్తున్న ఉత్తమ ఫలితాల గురించి వి.సి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డికి అధ్యాపక బృందం సవివరంగా వివరించింది. గిరిజన విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్థిరపడటమే కాకుండా తమ సమాజ అభ్యున్నతికి సేవలందిస్తున్న తీరు ప్రశంసనీయమని కళాశాల బృందం తెలియజేసింది. ఈ సందర్భంగా విద్యా విభాగం డీన్ ప్రొఫెసర్ రామనాథ్ కిషన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ విజయలత, విద్యావిభాగం ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, మోడరేషన్ బోర్డు సభ్యులు కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కాకతీయ యూనివర్సిటీకి హాజరైన కళాశాల బృందంలో ధనలక్ష్మి, రాంబాబు, నవీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం కళాశాల చేస్తున్న కృషి పట్ల పలువురు విద్యావేత్తలు అభినందనలు తెలియజేశారు.

## ప్రధాని సభను విజయవంతం చేయాలి



విశ్వంభర, సిద్దిపేట:- ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడీ మూడోసారి ప్రధాని అయ్యాక తెలంగాణకు తొలిసారి వస్తున్నారని చెప్పారు. ప్రతిపక్షాలకు అవకాశమివ్వకుండా రూ.9వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. గతంలో రాష్ట్రాభివృద్ధికి రూ.13లక్షల కోట్లు ఇచ్చారని గుర్తుచేశారు. దేశం కోసం మోడీ.. మోడీ కోసం మనం నినాదమే లక్ష్యంగా ముందుకెళ్దామని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, మోడీ అభిమానులు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్, సంతు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమా, నాయకులు కనకయ్య, కుమార్, కెమ్మసారం సంతోష్, బొడ్డు సునీల్, గందె సంతోష్, ఏర్వ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో ఘనంగా లక్ష మల్లెల పూజ



విశ్వంభర,సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్స వంలో భాగంగా శనివారం 2వ రోజు వేద పండితులు ధరూరీ రామానుజా చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష మల్లెల పుష్పార్చన నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకం నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. స్వామి వారికి అష్టోత్తర పూజలు నిర్వహించి, వడమాల సేవ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద సామూహిక లక్ష మల్లెల పూజ లతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హనుమ జయంతి వేడుకల సంద ర్భంగా ధరూరీ శ్రీనాధచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వ హించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లా డుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజుల పాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో భాగంగా 3వ రోజు ఆదివారం లక్ష నాగవల్లి దళార్చన పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 మంగళ వారం 5వ రోజు హనుమ జయంతి సందర్భంగా ఉదయం 8 నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరా ధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్క రణ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఆరగింపు మంగళా శాసనం, తీర్థ ప్రసాదముల తోపాటు భక్తులందరికీ అన్నప్రసా ద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమ జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కార్యనిర్వాహ ణాధికారి ఎం.పి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి పవన్ కుమార్ ఆచార్యులు, ధరూరీ శ్రీనాథచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాస చార్యులు, శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, శ్రీరంగం రాము,పబ్బా ప్రకాశరావు ,పబ్బా రామమూర్తి, జయప్రద, కొత్త రజిని, బచ్చు నీరజ, పద్మ, సునీత,పురం నాగరాజు, నారాయణ రావు, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గుట్కాపై చీత ఫోర్స్ మెరుపు దాడి

30 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



విశ్వంభర, నిజామాబాద్ జిల్లా :- బోధన్ మండలంలో ని ఆచన్ పల్లి గ్రామంలో చీతా ఫోర్స్ నిర్వహించిన మెరుపు దాడుల్లో రూ.30 లక్షల విలువ ఉన్న గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. శనివారం సీపీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇన్ చార్జి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో హెచ్కెజిఎన్ షాప్ దంప్తో పాటు హెచ్కెజిఎన్ మటన్ షాప్లో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గుట్కా సరుకుల అంచనా విలువ సుమారు రూ.30 లక్షలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, నిల్వలు, రవాణాపై పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న గుట్కా సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి అప్పగించినట్లు తెలిపారు.

## నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే



విశ్వంభర, షాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ఏట్ల ఎర్రవల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారుడు కాట్న మహేందర్ నూతనంగా నిర్మించుకున్న ఇంద్రమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏట్ల ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ శంకరి నర్సింలు, ఉపసర్పంచ్ కుమ్మరి వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ ఇబ్రహీం, మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరానికి రాగిజావ పంపిణీ



విశ్వంభర, ఇనుగుర్తి:మండల కేంద్రం ఇనుగుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ లో వందేమాతరం ఫౌండేషన్,ఎన్ఎఫ్ హెచ్సి,విఈడిసి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం లోని విద్యార్థులకు స్థానిక పీహెచ్సీ ఏఎన్ఎం పొన్నం కవిత శనివారం రాగి జావ వితరణ చేశారు. దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ దార్ల రామ్మూర్తి, కోమటిపల్లి మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, విద్యాపురం నాగేశ్వరరావు తదితరుల చేతుల మీదుగా రాగి జావ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం కవిత సేవా భావాన్ని వారు అభినందించారు. కార్యక్రమంలోబేతమల్ల చంద్రయ్య, బూర రజినీకాంత్, ఏఎన్ఎం అల్లిక, ఆశా కార్యకర్తలు శ్రీలత,రాధ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో 'కియా సైరోస్' లాంచ్

విశ్వంభర, హనుమకొండ జిల్లా :- వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులో గల మాలిక్ కియా షోరూంలో కియా సంస్థ రూపొందించిన సరికొత్త మోడల్ 'కియా సైరోస్' కారును హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇనగాల కారు ఫీచర్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, గరిష్ట భద్రతా ప్రమాణాలతో కూడిన వాహనాలను సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీ యమని ఆయన అన్నారు. కియా సైరోస్ కారు వినియోగదారులకు మంచి అనుభూతిని అందిస్తుందని ఆకాంక్షించారు.

# పార్టీలను చీల్చడానికే ఈడీ, సీబీఐ దాడులు- బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సెంట్రల్? బ్యూరో ఆఫ్? ఇన్వెస్టిగేష న్(సీబీఐ) వంటి ఏజెన్సీలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని, వారిని బీజేపీలో చేరాలని బలవంతం చేస్తోందని మండిపడ్డారు. శనివారం పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా నివాసంలో ఈడీ దాడుల నేపథ్యంలో కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను, అవినీతి నిరోధానికి కాకుండా ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేయడానికి వినియోగిస్తున్నారని కేజ్రీవాల్? ఆరోపించారు. రాజకీయ నేతలను బెదిరించి బీజేపీలో చేర్చడమే ఈ దాడుల అసలు ఉద్దేశమని ఆరోపించారు. సంజీవ్ అరోరాపై ఈడీ చర్యలు కూడా అదే దిశలో భాగమని పేర్కొన్నారు. ఇక, సంజీవ్ అరోరాకు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. రూ. 100 కోట్ల మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్ ప్రాంతాల్లోని ఐదు ప్రాంగణాల్లో ఈ దాడులు నిర్వహిస్తున్నారు. 'ఈడీ దాడుల అనంతరం మిత్తల్?ను బీజేపీలో చేర్చుకున్నారు' మరోవైపు, గత నెలలో అశోక్ మిత్తల్ ఇంటిపై జరిగిన ఈడీ దాడుల గురించి కూడా కేజ్రీవాల్? ప్రస్తావించారు. ఈడీ దాడులు చేసిన మరుసటి రోజే అశోక్ మిత్తల్?ను బీజేపీలో చేర్చుకున్నారని ఆయన గుర్తు చేశారు. అంటే, ఈడీ సోదాల అసలు ఉద్దేశం అక్రమ సంపద వెలికితీయడం కాదని, కేవలం ఆయన్ను దెబ్బతీసి, బీజేపీలోకి చేర్చుకోవడం కోసమే ఆ దాడులు జరిగాయని ఆరోపించారు. అయితే, సంజీవ్ అరోరా ఇంట్లో కూడా కొద్ది రోజుల క్రితం సోదాలు జరిగాయని, అయితే ఆయన బీజేపీలో చేరకపోవడంతో మళ్లీ మరోసారి ఈడీ దాడులు నిర్వహిస్తోందని కేజ్రీవాల్ పేర్కొన్నారు.' కేంద్రం పంజాబ్‌ను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోంది' మరోవైపు, బంగాల్ ఎన్నికలు ముగియగానే పంజాబ్‌లో ఈడీ దాడులు ప్రారంభమయ్యాయని కేజ్రీవాల్? ఆరోపించారు. గత కొన్నేళ్లుగా కేంద్రం పంజాబ్‌ను అనేక విధా లుగా ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. "పంజాబ్ జలాలపై దాడులు జరిగాయి. పంజాబ్ యూనివర్సిటీపై నియంత్రణ సాధించే ప్రయత్నాలు చేశారు. గ్రావీనియంత్రణ సాధించే ప్రయత్నాలు చేశారు. గ్రామీణాభివృద్ధి ుణాభివృద్ధి నిధులను నిలిపివేశారు. ఇప్పుడు వరుసగా ఈడీ దాడులతో రాష్ట్రాన్ని వేధిస్తున్నారు" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. పంజాబ్ గురువుల పుణ్యభూమిపంజాబ్ గురువుల పుణ్యభూమి అని కేజ్రీవాల్ అభివర్ణించారు. అయితే, కొన్ని వందల సంవత్సరాల క్రితం నేరాలు, అణచివేతల ద్వారా దేశాబ్ గురువుల పుణ్యభూమిపంజాబ్ గురువుల ంలోని అనేక ప్రాంతాలను ఔరంగజేబు తన నియంత్రణలోకి తీసుకున్నారని గుర్తుచేశారు. అనంతరం పంజాబ్‌కు వచ్చి గురువులపై ఘోరమైన అఘాయిత్యాలు పాల్పడ్డాడని పేర్కొన్నారు. కానీ గురువులు తమ త్యాగాల ద్వారా ఔరంగజేబును ఎదుర్కొని ప్రజలను రక్షించారని చెప్పారు. అయితే, ఇప్పుడు మోదీ కూడా మోసపూరితంగా దేశంలోని అనేక ప్రాంతాలను తన నియంత్రణలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఔరంగజేబు వలే మోదీజీ కూడా పంజాబీలపై అఘాయిత్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, పంజాబ్? గురువుల త్యాగం నుంచి స్ఫూర్తి పొంది, మోదీ అఘాయిత్యాలను ఎదుర్కొంటుందని చెప్పారు. కేజ్రీవాల్ వ్యాఖ్యపై స్పందించిన కేంద్ర మంత్రిఇదిలా ఉండగా, అరవింద్ కేజ్రీవాల్ చేసిన 'ఔరంగజేబు' వ్యాఖ్యపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. "అరవింద్ కేజ్రీవాల్ ప్రకటనపై స్పందించడం అంటే కేవలం సమయం వృథా చేయడమే అవుతుంది. భారత రాజకీయాల్లో ఆయన అధ్యాయం ముగిసిపోయింది. త్వరలోనే ఆయన పేరు కూడా కనుమరుగైపోతుంది. రాజకీయాల్లో కల్మషాన్ని వెదజల్లుతూ, రాజకీయ ప్రమాణాలను దిగజార్చారు. ప్రతిపక్షాలు ఇటువంటి ప్రతికూలతలకు అతీతంగా ఎదిగి, నిర్మాణాత్మక రాజకీయాలపై దృష్టి సారించాలి." అని మంత్రి కిరణ్? రిజిజు వ్యాఖ్యానించారు.

# కేరళ సీఎం అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ



**కేరళ :** కేరళ సీఎం ఎవరవుతారే విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. కేరళ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎంపిక పంచాయతీ ప్రస్తుతం ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి ఎవరనేది తేల్చేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు. ప్రస్తుతం కేరళ సీఎం రేసులో వీడీ సతీశన్, రమేష్ చిన్నితలా, కేసీ వేణుగోపాల్ ఉన్నారు. ఇక ఖర్గే నివాసానికి కేరళ కాంగ్రెస్ ముఖ్యనేతలు కూడా చేరుకున్నారు. ఇప్పటికే ఈ విషయమై ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని పరిశీలకులు సేకరించారు. అనంతరం, ఎమ్మెల్యేల అభిప్రాయాలపై అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. ఈ నేపథ్యంలో కేరళలో కీలకమైన నేతలతో చర్చించిన అనంతరం ఏఐసీసీ నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. కేరళ సీఎం ఎవరనే దానిపై ఈరోజు సాయంత్రానికి ఒక స్పష్టతఒక స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్టు వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే.. సతీశన్, రమేశ్ చిన్నితలా, కేసీ వేణుగోపాల్‌కు మద్దతుగా రాష్ట్రంలో వారి మద్దతుదారులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ర్యాలీలు నిర్వహించడంతో పాటు అనేక ప్రాంతాల్లో తమ ప్రియతమ నాయ ుకుల బిల్‌బోర్డులు, పోస్టర్లు ఏర్పాటు చేశారు.

# తమిళనాడులో కృత్రిమ సంక్షోభం: భారత మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గి



**న్యూఢిల్లీ:** ప్రభుత్వం ఏర్పాటు విషయంలో తమిళనాడులో కొనసాగుతున్న ప్రతిష్టంభనను 'కృత్రిమ సంక్షోభం'గా సీనియర్ అడ్వకేట్, భారత మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గి అభివర్ణించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా టీవీకే చీఫ్ విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించి ఉండాల్సిందని అన్నారు. తమిళనాడులోని రాజకీయ పరిస్థితిపై ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఇది రాజ్యాంగ సంక్షోభం పరిస్థితి కాదని, కృత్రిమ సంక్షోభమని చెప్పారు. మెజారిటీ మార్క్‌ను టీవీకే సాధించ నప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఫలితాలు వెలువడిన మొదటిరోజునే విజయ్‌ను గవర్నర్ కోరాల్సిందని రోహత్గి అభిప్రాయం వ్యక్తం చేశారు. 'మ్యాజిక్ నంబర్‌ను ఆయన సాధించి ఉండకపోవచ్చు. అదేమంత విషయం కాదు. రాజ్యాంగ సంప్రదాయాలకు ప్రకారం అతిపెద్ద పార్టీ నేతను ఆహ్వానించవచ్చు. ఒకటి రెండు వారాల్లో మద్దతు కూడగట్టుకుని స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించ వచ్చు. సభలో మెజారిటీ నిరూపించుకునే అవకాశం కల్పించవచ్చు. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా తగినంత బలం కూడగట్టుకుని ప్రభుత్వం కొనసాగించిన దాఖలాలు గతంలో కూడా ఉన్నాయి' అని రోహత్గి చెప్పారు. విశ్వాస పరీక్ష సమయంలో ఇతర పార్టీలు గైర్హాజరయినప్పుడు మైనారిటీ ప్రభుత్వం మనగడ సాగిస్తుందని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గతంలో చెప్పిన విషయాన్ని కూడా రోహత్గి ప్రస్తావించారు. 'మెజారిటీ మార్క్ 118 కావచ్చు, మరొకటి కావచ్చు. సంఖ్యాబలం చూపించమని పట్టుబట్టడం ద్వారా గవర్నర్ రాజ్యాంగ సంక్షోభాన్ని సృష్టిస్తుండటమే ఇప్పుడున్న అసలు సమస్య. ఇది పూర్తిగా తప్పు. బల నిరూపణ అసెంబ్లీలోనే కానీ, లోక్‌భవన్‌లో కాదు' అని రోహత్గి స్పష్టం చేశారు.

# 169 సెకన్లలో అలవోకగా శివతాండవ స్తోత్రాలు- మూడేళ్లకే జాన్వీకి రెండు ప్రపంచ రికార్డులు




**న్యూఢిల్లీ:** పిట్ట కొంచెం కూత ఘనం" అనే సామెతను నిజం చేస్తోంది జాన్వీ అనే చిన్నారి. వయసు కేవలం మూడేళ్లే అయినప్పటికీ, ఆమె ప్రతిభని చూస్తే పెద్దలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఈ బాల మేధావి కేవలం 169 సెకన్లలో శివ తాండవ స్తోత్రాన్ని పఠించి ప్రపంచ రికార్డులను సృష్టించిం ది. అంతేకాకుండా క్లిష్టమైన సంస్కృత శ్లోకాలు, చతుష్పదాలను కూడా అలవోకగా కంఠస్థం చేసి అందరి ప్రశంసలు అందుకుంటోంది. అయితే జాన్వీకి ఇది రెండో ప్రపంచ రికార్డ్ కావడం విశేషం?.2 నిమిషాల 49 సెకన్లలో శివతాండవ స్తోత్రంరత్లాం జిల్లాకు చెందిన నరేంద్ర స్వామి, జయా సోనీ దంపతుల కుమార్తె జాన్వీ సోనీ. ఈ చిన్నారి కేవలం ఎనిమిది నెలల వ్యవధిలోనే సంస్కృత శ్లోకాలు, శివతాండవ స్తోత్రాన్ని పూర్తిగా కంఠస్థం చేసి ప్రపంచ రికార్డు సాధించింది. ఇటీవల ఆమె 2 నిమిషాల 49 సెకన్లలో శివతాండవ స్తోత్రాన్ని నిరాటంకంగా పఠించి ఈ రికార్డు నెలకొల్పింది. ఈ ఘనతతో కుటుంబంతో పాటు నగరం, రాష్ట్రానికి కూడా పేరు తీసుకొచ్చిందిజాన్వి ప్రతిభ వెనక ఆమె కుటుంబ సభ్యుల కృషి ఎంతో ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆమె నాయనమ్మ ఊర్మిళా దేవి సోని నిరంతరం శ్లోకాలు నేర్పుతూ ప్రోత్సహించారని కుటుంబ సభ్యులు తెలిపారు. జయా సోనీ జాన్వీ శివతాండవ స్తోత్రాన్ని కంఠస్థం చేయించారని చెప్పారు. చిన్నప్పటి నుంచే జాన్వికి అసాధారణ జ్ఞాపకశక్తి ఉందని, ఒకసారి వినిపించిన విషయాన్ని వెంటనే గుర్తుంచుకుంటుందని ఆమె తండ్రి నరేంద్ర స్వామి తెలిపారు. హనుమాన్ చాలీసాతో మొదటి ప్రపంచ రికార్డ్

అయితే గతంలో జాన్వీ ఇలాంటి ఒక ప్రపంచ రికార్డ్?నే సాధించింది. గతేడాది సెప్టెంబర్ 1వ తేదీన, జాన్వి కేవలం 2 నిమిషాల 40 సెకన్లలో హనుమాన్ చాలీసా మొత్తాన్ని ఆగకుండా పఠించి తన మొదటి ప్రపంచ రికార్డు నెలకొల్పింది. సంస్కృతంలోని అనేక శ్లోకాలను కూడా జాన్వీ గుర్తుంచుకుంటుం దని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఈ అద్భుతమైన ప్రతిభతోనే జాన్వీ 'లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్', 'వెబ్ వరల్డ్ రికార్డ్స్?'లో చోటు సంపాదించుకుందని అన్నారు. అలాగే చిన్నారి ప్రత్యేక విజయానికి గాను స్వర్ణకార సంఘం, రత్లాం కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ జాన్విని సత్కరించారని చెప్పారు. ప్రఎపోలీసు సూపరింటెండెంట్ జాన్విని ్తతం జాన్వికి రామచరితమానస్‌తో పాటు మహిషాసుర మర్దిని స్తోత్రాన్ని కూడా కంఠస్థం చేయిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ రికార్డులు సాధించాలని జాన్వి కుటుంబం ఆశిస్తోంది. కేంద్రమంత్రుల ప్రశంసలుచిన్నారి జాన్వి ప్రతిభ గురించి తెలుసుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆమెను భోపాల్‌లోని తన నివాసానికి ఆహ్వానించి అభినందించారు. జాన్వికి ఆశీర్వాదాలు అందజేసి మూడు ప్రత్యేక రికార్డులను బహూకరించారు. జాన్వి అద్భుత ప్రతిభకు ముగ్ధుడైన మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జగదీశ్? దేవ్డా ఆమెను ఒడిలో కూర్చోబెట్టుకుని ప్రేమగా పలకరించారు. అనంతరం నగదు బహుమతిని అందజేసి అభినందించారు. 18 నెలల మరో చిన్నారి ప్రతిభఅలాగే బిహార్‌లోని గయ జిల్లాకు చెందిన మరో 18 నెలల మరో చిన్నారి తన ప్రతిభతో రెండు ప్రపంచ రికార్డులను సాధించి అందరితో ఔరా అనిపించింది. సతీక్ష ఆదర్శ్ అనే ఈ చిన్నారి 50 నిమిషాల్లోనే వస్తువులు, జంతువులు, పండ్లు, కూరగాయలు, వృత్తులు, దేశాల జాతీయ జెండాలు, ప్రపంచ అద్భుతాలు, స్వాతంత్ర్య సమరయోధులు వంటి 330 ఫొటోలను చూసి గడగడా పేర్లు చెప్పేసింది. అలా వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఆమె పేరును నమోదు చేసుకుంది. పూర్తి కథనం కోసం ఈ లింక్?పై క్లిక్ చేయండి

# 'ఎక్కువ సీట్లు గెలిచినా ప్రతిపక్షంలోనే'- తమిళనాట 'హంగ్' వేళ 1997 నాటి బీజేపీ నేత ప్రసంగం వైరల్



తమిళనాడులో హంగ్ అసెంబ్లీ ఏర్పడటంతో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. హీరో విజయ్‌కు చెందిన టీవీకే 107 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించినా, ప్రభుత్వ ఏర్పాటుకు అవస రమైన మ్యాజిక్ ఫిగర్ 118ని చేరుకునేందుకు చెమటోడ్చాల్సి వచ్చింది. చివరకు 5 సీట్లు కలిగిన కాంగ్రెస్, 2 సీట్లు కలిగిన సీపీఐ, 2 సీట్లు కలిగిన సీపీఎం, 2 సీట్లు కలిగిన వీసీకేల తో చేతులు కలపాల్సి వచ్చింది. 59 సీట్లతో రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచిన డీఎంకే ఈ ప్రభుత్వంలో భాగం కాలేదు. 47 సీట్లు కలిగిన మూడో అతిపెద్ద పార్టీ అన్నాడీఎంకే సైతం ప్రతిపక్షంలో కూర్చునేందుకే రెడీ అయింది. ఈ తరుణంలో దివంగత బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో చేసిన ప్రసంగం వీడియో వైరల్ అవుతోంది. అందులోని అంశాలు హంగ్ సర్కారులోని సమీకరణాలను తేటతెల్లం చేసేలా, తమిళనాడు ప్రస్తుత పరిణామాలకు అద్దంపట్టేలా ఉన్నాయి. ఆ వివరాలను తెలుసుకుందాం. 13 రోజుల్లోనే వాజ్‌పేయి రాజీనామాహెచ్‌డీ దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో ప్రమోద్ మహాజన్ ప్రసంగించారు. ఆ ప్రసంగంలో ఆయన పదునైన పరిశీలనలతో పాటు హాస్యభరిత వ్యాఖ్యానాలూ ఉన్నాయి. ఈ ప్రసంగం గురించి తెలుసుకునే ముందు మనం ఆనాటి రాజకీయ సమీకరణాలపై ఒక అవగాహనకు రావాలి. 1996 లోక్‌సభ ఎన్నికలలో ఏ పార్టీ కూడా సంపూర్ణ మెజారిటీని సాధించలేదు. బీజేపీ 161 ??సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆహ్వానించా రు. శివసేనతో సహా అప్పటికే ఉన్న తన మిత్ర పక్షాలతో కలిసి బీజేపీ సుమారు 194 సీట్లను సాధించగలదని వాజ్‌పేయి అంచనా వేశారు. తమకు టీడీపీ, డీఎంకే, ఏజీపీ వంటి ప్రాంతీయ పార్టీల మద్దతు సైతం లభిస్తుందని ఆయన ఆశించారు. అయితే, ఆ పార్టీలు లౌకికవాదాన్ని సాకుగా చూపించి బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు నో చెప్పాయి. ఇక తమ ప్రభుత్వానికి మెజారిటీ లేదని స్పష్టమైనప్పుడు, వాజ్‌పేయి ఒక ముఖ్యమైన ప్రసంగం చేసి 13 రోజుల తర్వాత (1996, మే 28న) రాజీనామా చేశారు. దేవెగౌ డ సర్కారున్న పాత కేసులలో దేవెగౌడ ప్రభుత్వం సీబీఐని రెచ్చగొడుతోందని సీతారాం కేసరి అనుమానించారు. ఉపసంహరించుకోవడమే సరైన మార్గమని ఆయన నిర్ణయించుకున్నారు. 1997 మార్చి ఉపసంహరించుకోవడంతో దేవెగౌడ ప్రభుత్వం పడిపోయింది. ఏప్రిల్ 11న దేవెగౌడ విశ్వాస తీర్మానంలో ఓడిపోయి రాజీనామా చేశారు. ఈ విశ్వాస తీర్మానం సందర్భంగానే దివంగత బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ లోక్‌సభలో అద్భుత ప్రసంగం చేశారు. 'నాది అతిపెద్ద పార్టీ.. ప్రతిపక్షంలో ఉన్నాను' "నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. నేను అతిపెద్ద పార్టీకి చెందినవాడిని, అయినా ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ బల్లవ్ పాణిగ్రాహి రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ఆ పార్టీ ప్రభుత్వంలో లేకపోయినా దానికి మద్దతు ఇస్తోంది. సీపీఐ(ఎం) ఎంపీ ఎంఏ బేబీ మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. యునైటెడ్ ఫ్రంట్ కూటమిలో ఉన్నా, ఆయన ప్రభుత్వంలో లేరు. ఎంపీ రమాకాంత్ ఖలప్ ఆయన పార్టీ (మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ)లోని ఏకైక సభ్యుడు. అయినప్పటికీ ఈ ప్రభుత్వంలో భాగంగా ఉన్నారు. ఇదెంతో విచిత్రమైన వైరుధ్యం. ఎందుకంటే అతిపెద్ద పార్టీ ప్రతిపక్షంలో ఉంది. కేంద్ర మంత్రి మండలిలో ఒకే ఒక ఎంపీని కలిగిన పార్టీ ఉంది. అంటే చిన్నచిన్న పార్టీలు కూడా ప్రభుత్వాన్ని శాసిస్తున్నాయి. ఇకపై ఇలాంటి మరిన్ని ఆశ్చర్యకరమైన పరిణామాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. పెద్దదే అయినప్పటికీ విచ్ఛిన్నమైన కూటమికి నాయకుడిగా దేవెగౌడ నిలిచారు' అని ప్రమోద్ మహాజన్ పేర్కొన్నారు.

# టీవీకే విడుదల చేసిన వీడియోపై స్పందించిన దినకరన్



**చెన్నై, మే 9:** టీవీకే పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యే మన్నార్గుడి కామరాజ్ వీడియోపై అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం పార్టీ అధినేత దినకరన్ స్పందించారు. టీవీకే విడుదల చేసిన వీడియోపై అనుమానాలున్నాయని అన్నారు. మొత్తం వీడియోను ఎందుకు రిలీజ్ చేయటం లేదని ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ పార్టీ ఎమ్మెల్యే లేఖను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. టీవీకే పార్టీ విడుదల చేసిన లేఖ తమది కాదన్నారు. కామరాజు పేరుతో ఫేక్ లెటర్‌ను గవర్నర్‌కు ఇచ్చారన్నారు. లేఖపై కామరాజు సంతకం పెట్టే వీడియోను ఎవరు ఎప్పుడు తీశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వీడియో ఒరిజినల్ కాదన్న అనుమానం వ్యక్తం చేశారు. మొత్తం వీడియోను టీవీకే ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఫోర్జరీ లేఖపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కాగా, శుక్రవారం అర్థరాత్రి నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తమ పార్టీ ఎమ్మెల్యే కామరాజ్ మద్దతు లేఖను విజయ్ గవర్నర్‌కు అందించటంపై టీటీవీ దినకరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్నార్గుడి ఎమ్మెల్యే కామరాజ్ అందుబాటులో లేరని, ఆయనను అపహరించి ఉండొచ్చని ఆయన ఆరోపించారు. అర్థరాత్రి గవర్నర్‌ను కలిసి దీనిపై ఫిర్యాదు చేశారు. వీసీకే చీఫ్ తిరుమావళవన్‌తో విజయ్ భేటీప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మద్దతుకోరుతూ టీవీకే చీఫ్ విజయ్ వీసీకే చీఫ్ తిరుమావళవన్‌తో భేటీ అవ్వనున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి వీసీకే పార్టీకి చెందిన రెండు సీట్లు కీలకంగా మారాయి. వీసీకే మద్దతు ఇస్తే విజయ్ సీఎం అవ్వడానికి మార్గం సుగమం అవ్వనుంది.

# సీఎంగా సువేందు ప్రమాణ స్వీకారం.. మనసు మార్చుకున్న మమతా బెనర్జీ

**కోల్‌కతా, మే 9:** 'నాపై గెలిచింది బీజేపీ కాదు, ఎన్నికల కమిషన్. నేను రాజీనామా చేయను' అని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమె ఇప్పటి వరకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయలేదు. ఈ రోజు(శనివారం) సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మమతా బెనర్జీ మనసు మార్చుకున్నారు. తన ఎక్స్ ఖాతాలో బయోను మార్చారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ శాసనసభ) అని రాసుకున్నారు.ం

అంతకు ముందు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అని ఉండేది. కాగా, ముఖ్యమంత్రి పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో గురువారం నాడు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ ఆర్.ఎన్.రవి రద్దు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(2)(బి) ప్రకారం రాష్ట్ర శాసనసభను అధికారికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. 2026 మే 7 నుంచి ఈ ఆదేశాలు అమలవుతాయని గవర్నర్ తెలిపారు.

# అందుకే సువేందుకు సీఎం పీఠం- కుల, సంస్థాగత సమీకరణాల వ్యూహం



**బంగాల్:** బంగాల్ ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రి నరేం ద్ర మోదీ సమక్షంలో శనివారం సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బంగాల్‌లో తొలి బీజేపీ సీఎంగా ఆయన రికార్డు సృష్టించారు. బంగాల్ బీజేపీలో ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యేలు చాలామందే ఉన్నారు. కానీ ఆర్ఎస్ఎస్ నేపథ్యం లేని సువేందు అధికారినే సీఎంగా బీజేపీ పెద్దలు ఎంపిక చేయడానికి కారణం ఏంటి? రాజకీయ, వ్యూహాత్మక, సామాజిక సమీకరణాలు ఏంటి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సువేందు సారథ్యంలో ఇప్పుడు బీజేపీ ఏ వర్గాలు, ప్రాంతాలపై ఫోకస్ పెట్టనుంది అసలు ఇప్పుడు బీజేపీ ముందున్న లక్ష్యాలు ఏంటి? 2021లో నందిగ్రామ్‌లో, 2026లో భవానీపుర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీని ఓడించడం ద్వారా రాజకీయాల్లో తన స్థాయిని సువేందు పెంచుకున్నారు. ఈ సంచలన విజయాలకు బహుమతిగా ఇప్పుడు సీఎం పదవి ఆయన్ను వరించింది. దీంతోపాటు సామాజిక సమీకరణాల పరంగా, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో సువేందుకు కమలదళం పట్టం కట్టింది. తొలి ఓబీసీ సీఎంగా సువేందుబయటి పార్టీ, ఉన్నత వర్గాల పార్టీ అనే రాజకీయ అపవాదును బంగాల్‌లో చెరుపుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈ రాష్ట్రంలో తొలి బీజేపీ సీఎం అయ్యే కులానికి చెందిన సువేందు అధికారికి ఇచ్చింది. రికార్డును సృష్టించారు. శుక్రవారం కోల్‌కతాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా ప్రకటించారు. సువేందు అధికారి ముఖ్యమంత్రి అయితే బంగాల్‌లో బీజేపీ పూర్తిస్థాయిలో సంస్థాగతంగా బలోపేతం అవుతుందని నాయకత్వం భావిస్తోంది. బంగాల్ జనాభాలో సుమారు 10 శాతానికిపైగా మహిష్యా కులస్తులు ఉన్నారు. సువేందు అధికారి ఈ కులానికి చెందిన నాయకుడే. ఆయనకు సీఎంగా అవకాశాన్ని ఇవ్వడం ద్వారా మహిష్యా కులస్తులతో పాటు యావత్ ఓబీసీ వర్గం మనసులను బీజేపీ గెల్చుకుంది. ఇప్పటివరకు బంగాల్‌కు సీఎంలు అయిన నేతల జాబితాను చూస్తే, దాదాపు అందరూ బ్రాహ్మణ, కాయస్థ లేదా బైద్య వంటి అగ్రవర్ణాలకు చెందినవారే ఉన్నారు.

# ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం



**విశాఖపట్నం, మే 09:** వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు.'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.

# శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్ - సైబర్ వలలో ఢిల్లీ భక్తులు

**శ్రీశైలం:** శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి యాత్రికుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. తాజాగా ఢిల్లీకి చెందిన 27 మంది భక్తులు గదుల బుకింగ్ పేరుతో మోసపోయారు. వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చి రోడ్డున పడ్డ ఆ యాత్రికుల కష్టాన్ని చూసి శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు చలించిపోయారు. వారికి అండగా నిలిచి, ఉచిత వసతి కల్పించి ఆపద్బాంధవుడిలా మారారు. ఈ ఆన్‌లైన్ మోసం, దేవస్థానం అధికారుల మానవత్వానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆన్‌లైన్‌లో గదుల వేట, నేరగాళ్ల వల! : ఢిల్లీకి చెందిన ఆనంద్ కుమార్ అనే భక్తుడు తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని ప్లాన్ చేసుకున్నారు. గత నెలలో ఆయన వసతి గదుల కోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేశారు. సైబర్ నేరగాళ్లు శ్రీశైలం 'మల్లికార్జున సదన్' పేరుతో సేమ్? టూ సేమ్? నిజమైన దానిలా కనిపించే ఒక ఫేక్? వెబ్‌సైట్‌ను సృష్టించారు. ఆనంద్ కుమార్ పొరపాటున ఆ నకిలీ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యారు. తమ బృందంలోని 27 మందికి సరిపడా మొత్తం 9 ఏసీ గదులను



అందులో బుక్ చేశారు. ఆ గదుల కోసం రూ. 15,000 నగదును పేటీఎం ద్వారా సైబర్ నేరగాళ్ల అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు.శ్రీశైలం చేరాక, దిమ్మతిరిగే నిజం! : గదులు బుక్ అయిపోయాయి కదా అన్న ధీమాతో ఆనంద్ కుమార్ బృందం ప్రయాణం ప్రారంభించింది. ఢిల్లీ నుంచి ఈ 27 మంది ముందుగా హైదరాబాద్ చేరుకున్నారు. అక్కడినుంచి ఒక టూరిస్ట్ బస్సు మాట్లాడుకుని శుక్రవారం శ్రీశైలం మహా క్షేత్రానికి చేరుకున్నారు. నేరుగా దేవస్థానానికి చెందిన మల్లికార్జున సదన్‌లోకి వెళ్లారు. రిసెప్షన్ కౌంటర్ దగ్గరకు వెళ్లి, ఆన్‌లైన్‌లో గదులు బుక్ చేసుకున్న రసీదును సిబ్బందికి చూపించారు. ఆ రసీదును పరిశీలించిన సిబ్బంది, అది నకిలీదని చెప్పారు. దీంతో ఢిల్లీ యాత్రికులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. తాము సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయామని గ్రహించి లబోదిబోమన్నారు. స్పందించిన ఈవో, ఉచిత వసతి, దర్శనం : చిన్నపిల్లలు, వృద్ధులతో వచ్చిన ఆ ఢిల్లీ యాత్రికులు గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితిపై 'ఈటీవీ'లో వార్త ప్రసారం అయింది. వెంటనే శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు ఈ ఘటనపై స్పందించారు. మోసపోయిన 27 మంది భక్తులకు స్వయంగా అండగా నిలిచారు. వారికి దేవస్థానం తరపున వెంటనే ఒక ఉచిత కాటేజీని కేటాయించారు. అంతేకాకుండా వారందరికీ ఉచితంగా భోజనం పెట్టి, స్వామివారి క్యూలైన్లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు కూడా చేశారు.నేరగాళ్లపై కేసు, అధికారులకు కృతజ్ఞతలు : ఈ తరహా ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయాలని దేవస్థానం నిర్ణయించింది. బాధిత భక్తుడు ఆనంద్ కుమార్ నుంచి దేవస్థానం పీఆర్వో ఒక లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకున్నారు. ఈ నకిలీ వెబ్‌సైట్ సృష్టించిన సైబర్ నేరగాళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేసి, కేసు నమోదు చేయనున్నట్లు ఈవో శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఏ పరిచయం లేని రాష్ట్రంలో తాము మోసపోయి ఖంగుతిన్నారు. తాము సైబర్ నేరగాళ్ల చేతిలో ోడ్డున పడితే, తమకు ఉచిత వసతి, దర్శనం, భోజనం కల్పించిన ఈవో శ్రీనివాసరావుకు ఢిల్లీ యాత్రికులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం సిబ్బంది సేవలను కొనియాడారు. భక్తులు ఎవరూ గూగుల్‌లో కనిపించే అనధికారిక నంబర్లు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మి డబ్బులు చెల్లించవద్దని, కేవలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే గదులు, ఆర్జిత సేవలు బుక్ చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# రబీలో రూ.4,410 కోట్ల ధాన్యం కొనుగోలు - 24 గంటల్లోనే నిధులు చెల్లింపు: మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి:** రాష్ట్ర రైతుల ఇబ్బందులను గుర్తించి కేంద్రం పెద్ద మనసు చాటుకుంది. 8 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతన్నలకు ఊరట లభించింది. రబీలో రూ.4,410 కోట్ల ధాన్యం కొని 24 గంటల్లోనే 94% నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం చారిత్రాత్మక రికార్డు అని పౌరస రఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపా రు.రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బాయిల్డ్ రైస్ కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరగా, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రం నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందని వెల్లడిస్తూ కేంద్ర ప్రభుతా ్వనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.24 గంటల్లో 94% చెల్లింపులు: శుక్రవారం విజయవాడ రామవరప్పాడులోని రైతు భరోసా కేంద్రం, మిల్లులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండీ ఎస్. ఢిల్లీరావుతో కలిసి ధాన్యం కొనుగోలు తీరుతెన్నులపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రబీ సీజన్‌లో ఇప్పటివరకు రూ.4,410 కోట్ల




విలువైన ధాన్యాన్ని సేకరించామని చెప్పారు. అందులో 94 శాతం నిధులను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేశామని పేర్కొన్నారు. ఇది చారిత్రాత్మక రికార్డు అని, గత ప్రభుత్వాల హయాంలో నెలల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.70 లక్షల టన్నుల లక్ష్యం: రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టిందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గతంలో ఎన్నడూ లేని విధంగా పారదర్శకత, వేగాన్ని తీసుకొచ్చామని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పౌరసరఫరాల శాఖ, జిల్లా యంత్రాంగం, కార్పొరేషన్ సమన్వయంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు.'ఉమ్మడి కృష్ణా జిల్లాలో ధాన్యం సేకరణ, కొనుగోలు, చెల్లింపుల గురించి రైతులతో నేరుగా మాట్లాడి ఆరా తీశాం. ఎన్టీఆర్ జిల్లాలో ధాన్యం సేకరణ గణనీయంగా పెరిగింది. గత ఏడాది కేవలం 30 వేల మెట్రిక్ టన్నులు సేకరించగా, ఈ ఏడాది ఇప్పటికే 80 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం. ఇది గతేడాదితో పోలిస్తే 130-140 శాతం అదనం. అంచనాల కంటే దిగుబడి ఎక్కువగా ఉన్నందున జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు ఎన్టీఆర్ జిల్లాకు అదనంగా మరో 30 వేల మెట్రిక్ టన్నుల కోటాను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఈ రబీలో జిల్లా నుంచి మొత్తం లక్షా 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబోతున్నాం.' - మంత్రి నాదెండ్ల మనోహర్పొరుగు జిల్లాల మిల్లర్లకు అనుమతి: రైతుల కోరిక మేరకు ఇతర జిల్లాల మిల్లర్లు వచ్చి ధాన్యం సేకరించే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి చెప్పారు. ప్రస్తుతం ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా మిల్లర్లలకు అనుమతి ఉందని, అవసరమైతే పొరుగు జిల్లాల మిల్లర్లకు కూడా ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. లారీలు, గోనె సంచుల నాణ్యత వంటి చిన్న చిన్న స్థానిక సమస్యలను సిబ్బంది ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపుకు ఏపీ: మంత్రి సంధ్యారాణి

**అమరావతి, మే 9:** విధ్వంస పాలన నుంచి వికాస పాలన వైపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళు తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందన్నారు. వైసీపీ హయాంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికే భయపడేవారని.. నేడు ప్రజలకు అందుబా టులో ఉన్న ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయని మంత్రి అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ సాధించడం కూటమి ప్రభుత్వ చరిత్రాత్మక విజయంగా చెప్పుకొచ్చారు. యువత చేతిలో ఆయుధాలు కాదు.. ఉద్యోగాలు, నైపుణ్యాలు, అవకాశాలు ఉండాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు




ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సంఘటనన్నారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కేంద్ర సహకారంతో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని సంధ్యారాణి అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టామని తెలిపారు. జగన్‌కు ఇంట్లో వారిపైనే గౌరవం లేదని.. ఇక ప్రజలపై గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికార దాహం కోసం యువత చేతికి కత్తులు, గొడ్డళ్లు ఇచ్చే వైసీపీ నేతల మోసపూరిత మాటలకు బలికావొద్దని.. కోడికత్తి శ్రీను ఉదంతాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సూపర్ 6 పథకాలు గిరిజనులకు ఎంతగానో తోడ్పడుతు న్నాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

# సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు.. కడపలో ఉద్రిక్తం



**కడప, మే 9:** నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సర్కిల్‌ను టిప్పు సుల్తాన్ సర్కిల్‌గా మార్చడంపై వివాదం చెలరేగింది. ఆల్మాస్ పేట సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టడాన్ని ఓ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. హనుమాన్ సర్కిల్‌గా మార్చాల ని పట్టుబడుతోంది. టిప్పు సుల్తాన్ పేరును కొనసాగించాలని మరో వర్గం ఆందో ళనకు దిగింది. దీంతో సర్కిల్ వద్ద ఇరువర్గాలు ఆందోళనకు దిగాయి.ఇరువర్గాల కు చెందిన మద్దతుదారులు భారీగా అక్కడకు చేరుకున్నా రు. సమాచారం అందిన వెంటనే పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు అక్కడకు చేరుకు న్నా ఓయి. రెచ్చిపోయిన ఇరువర్గాలు పరస్పరం రాళ్ల దాడులకు దిగాయి. ఈ దాడుల్లో తాలూ కా సీఐ కానిస్టే బుళ్లు గాయపడ్డారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ దాడుల్లో తాలూ కా సీఐ నరసింహారావు, మరో ఇద్దరు కానిస్టే వెంటనే పోలీసులు లాఠీచార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

# జీవితాంతం రుణపడి ఉంటాం' - ఒమెన్‌లో చిక్కుకున్న మహిళను కాపాడిన పవన్ కల్యాణ్

**అమరావతి:** కుటుంబానికి ఆర్థిక అండగా నిలబడేందుకు విదేశాల్లో పనిచేస్తే, అధిక ఆదాయం సంపా దించి తమ ఆత్మీయులను మరింత మెరుగ్గా పోషించవచ్చని చాలామంది భావిస్తుం టారు. అన్నమయ్య జిల్లా వాయల్పాడుకు చెందిన షాన్వాజ్ కూడా సరిగ్గా ఇలాంటి ఆశనే పెట్టుకు న్నారు. తన సొంత పిల్లలను వదిలిపెట్టి, పని నిమిత్తం ఆమె ఒమన్‌కు వెళ్లారు. అయితే, గత కొద్ది రోజులుగా అక్కడ పరిస్థితులు ఒక్కసారిగా దారుణంగా మారిపోయాయి. దీంతో ఆమె రహస్యంగా ఒక సెల్ఫీ వీడియోను చిత్రీకరించి, తనను రక్షించాల్సిందిగా పవన్ కల్యాణ్?ను వేడు కున్నారు. ఆమె విజ్ఞప్తికి తక్షణమే స్పంది ంచిన ఉప ముఖ్యమంత్రి, ఆమె సురక్షితంగా భారతదేశానికి తిరిగి వచ్చేలా చేయడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలను చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? చొరవతో షాన్వాజ్ తన స్వస్థలానికి సురక్షితంగా తిరిగి రాగలిగారు.దేశానికి రప్పించేందుకు ప్రయత్నా లు : షాన్వాజ్‌ను సురక్షితంగా స్వదేశానికి



రప్పించేందుకు సహకరించాల్సిందిగా ఆయన ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనికి వెంటనే స్పందించిన విదేశాంగ శాఖ అధికారులు, షాన్వాజ్‌ను తిరిగి దేశానికి తీసుకువచ్చారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న షాన్వాజ్‌ను జనసేన నాయకులు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తోడ్కొని వెళ్లారు. అక్కడ ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, ఆమె స్వగ్రామానికి పంపించారు. తన సురక్షిత ప్రయాణానికి భరోసా కల్పించినందుకు ఆమె పవన్ కల్యాణకు తన హృదయ పూర్వక కృతజ్ఞ తలు తెలియజేశా రు.ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు : మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సోషల్ మీడియా వేదిక 'శ' (ఎక్స్) ద్వారా స్పందిస్తూ, తన విజ్ఞప్తిని మన్నించి షాన్వాజ్ స్వదేశానికి తిరిగి రావడంలో సహకరి ంచిన రాయబార కార్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు."నేను పెట్టిన వీడియోకు పవన్?కల్యాణ్ స్పందించారు. వెంటనే అక్కడున్న అధికారులతో మాట్లాడి నన్ను ఆ బంధీ నుంచి విడిపించి, సేఠ్?కు తగిన విధంగా బుద్ధి చెప్పారు. మంచి ఆహారంతో పాటు వైద్య పరీక్షలు కూడా నిర్వహించి, కొంత ఆర్థికంగా సహాయం చేశారు. నేను నా కుటుంబసభ్యులు పవన్? కల్యాణ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాం." -షాన్వాజ్, బాధితురాలవీడియో పెట్టేందుకు గల కారణాలు : ఆమె సోషల్ మీడియాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. అందులో ఆమె కన్నీటి పర్యంతమవుతూ, అక్కడ తాను అనుభవిస్తున్న వేధింపులను వివరించారు. తన యజమాని "సేఠ్" తనను ఒక గదిలో నిర్బంధించి నిరంతరం వేధింపులకు గురిచేశారని, అంతేకాకుండా ఆహారం, నీరు ఇవ్వకుండా శారీరకంగా దాడి చేశారని ఆమె ఆరోపించారు. తనకు స్వేచ్ఛగా మాట్లాడే సమయం కూడా దొరకడం లేదని, మరణం అంచున ఉన్నట్లు అనిపిస్తోందని చెబుతూ, తనను కాపాడాలని ఆమె ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?ను వేడుకుంది.తాను చనిపోతే, తన ముగ్గురు పిల్లలను చూసుకునేందుకు, ఆదుకునేందుకు ఎవరూ మిగలరని ఆమె వాపోయింది. తాను ఆ వీడియోను బాత్రూమ్‌లో రికార్డ్ చేశానని, ఒకవేళ తన యజమానికి అది తెలిస్తే అతను తనను చంపేస్తాడని భయపడుతున్నానని వెల్లడిస్తూ ఆమె తన ఆవేదనను వ్యక్తం చేసింది. కన్నీళ్లు ధారగా కారుతుండగా, తనను రక్షించాలని, తన ముగ్గురు పిల్లల భద్రత, రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**అమరావతి, మే 9:** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది.పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

# పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు

**అమరావతి:** పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ




బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది.

# ఫిన్ అలెన్ విధ్వంసం



ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్ దిశగా దూసుకుపోతున్న తరుణంలో, కోల్‌కతా నైట్ రైడర్స్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. శుక్రవారం రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన 51వ ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ (ఐజ) నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని కేకేఆర్ అలవోకగా ఛేదించింది. ఫిన్ అలెన్ వీరబాదుడుతో కేకేఆర్ 8 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని అందుకుని, ఈ సీజన్‌లో వరుసగా నాలుగో గెలుపును తన ఖాతాలో వేసుకుంది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా బౌలర్ల ధాటికి విలవిలలాడింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 142 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఢిల్లీ బ్యాటర్లలో ఆశుతోష్ శర్మ (39), పథుమ్ నిస్సాంక (50) మినహా మిగిలిన వారెవరూ కనీస పోరాటం చేయలేకపోయారు. ముఖ్యంగా కేకేఆర్ బౌలర్లు కార్తీక్ త్యాగి, వైభవ్ అరోరా తమ కట్టుదిట్టమైన బౌలింగ్ తో ఢిల్లీని కట్టడి చేశారు. అక్షర్ పటేల్ వంటి స్టార్ బ్యాటర్ కూడా బౌండరీ కొట్టడానికి నానా తంటాలు పడాల్సి వచ్చింది.143 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ కు ఆరంభంలో చిన్నపాటి షాక్ తగిలింది. కెప్టెన్ అజింక్య రహానే (రన్ అవుట్), అంగ్‌క్రిష్ రఘువంశీ (1) వెంటనే పెవిలియన్ చేరారు. అయితే, ఓపెనర్ ఫిన్ అలెన్ అస్సలు తగ్గలేదు. మిచెల్ స్టార్క్ వేసిన బంతిని సిక్సర్‌గా మలిచి కేవలం 32 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అలాగే 47 బంతుల్లో సెంచరీ పూర్తి చేసి అజేయంగా నిలిచాడు. తన ఇన్నింగ్స్ లో 10 సిక్సర్లు, 5 ఫోర్లు ఉన్నాయి. ఫిన్ అలెన్ విధ్వంసానికి తోడు కేమరూన్ గ్రీన్ అండగా నిలవడంతో కేకేఆర్ విజయం నల్లేరు మీద నడకలా సాగింది. కేకేఆర్ బ్యాటర్లు ఏమాత్రం కనికరం చూపకుండా ఢిల్లీ బౌలర్లను ఉతికి ఆరేశారు. కేవలం 14.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసి లక్ష్యాన్ని చేరుకున్నారు. అంటే మరో 34 బంతులు మిగిలి ఉండగానే కేకేఆర్ విజయఢంకా మోగించింది. ఈ గెలుపుతో కేకేఆర్ నెట్ రన్ రేట్ కూడా భారీగా మెరుగుపడింది. ఢిల్లీ బౌలర్లు కుల్దీప్, స్టార్క్ వంటి వారు ఉన్నప్పటికీ కేకేఆర్ జోరును ఆపలేకపోయారు.ఈ విజయంతో కోల్‌కతా నైట్ రైడర్స్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపరుచుకుంది. వరుసగా ఐదు మ్యాచ్‌లు ఓడిపోయిన తర్వాత, వరుసగా నాలుగు మ్యాచ్‌లు గెలిచి కేకేఆర్ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. మరోవైపు, ఈ ఓటమితో ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. అక్షర్ పటేల్ కెప్టెన్సీలో ఢిల్లీకి ఇది 6వ ఓటమి కావడం గమనార్హం.

# రోజుకు కేవలం రూ.45 పొదుపుతో రూ.25 లక్షల రిటర్న్స్.. జీవితాంతం ఉచిత బీమా!



: భారతీయ జీవిత బీమా సంస్థ (ఎ×జ) దశాబ్దాలుగా కోట్ల మంది భారతీయులకు నమ్మకమైన పెట్టుబడి మార్గంగా ఉంది. నేటి కాలంలో మార్కెట్లో ఎన్ని పెట్టుబడి ఆప్షన్ ఉన్నప్పటికీ, సామాన్యులు తమ డబ్బు సురక్షితంగా ఉంటూనే, భారీ లాభాలను అందించే పథకాల కోసం వెతుకుతుంటారు. అలాంటి వారి కోసం ఎల్ఐసి అందిస్తున్న అద్భుతమైన పథకమే 'న్యూ జీవన్ ఆనంద్' పాలసీ అందుబాటులో ఉంది. ఈ పాలసీ కేవలం పొదుపు మార్గం మాత్రమే కాదు, మీ కుటుంబానికి ఆర్థిక భరోసానిచ్చే ఒక బలమైన కవచం. తక్కువ ప్రీమియంతో దీర్ఘకాలంలో పెద్ద మొత్తాన్ని పొందాలనుకునే వారికి ఇది సరైన ఎంపిక.చిన్న మొత్తంతో భారీ నిధి:

చాలామంది ఒక పెద్ద మొత్తాన్ని కూడబెట్టాలంటే నెలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టాలని అనుకుంటారు. కానీ, జీవన్ ఆనంద్ పాలసీ ఆ నమ్మకాన్ని మారుస్తుంది. ఈ లెక్కను ఒకసారి గమనించండి.

పాలసీ కాలపరిమితి: 35 ఏళ్లు.వార్షిక ప్రీమియం: సుమారు రూ.16,300.

నెలవారీ పొదుపు: రూ.1,359 (అంటే రోజుకు కేవలం రూ.45 మాత్రమే).ఈ 35 ఏళ్ల కాలంలో మీరు మొత్తం రూ.5.70 లక్షలు జమ చేస్తారు. కానీ మెచ్యూరిటీ సమయంలో మీకు లభించే మొత్తం అక్షరాలా రూ.25 లక్షలు. ఇందులో రూ.5 లక్షల మూల బీమా మొత్తం రూ.8.60 లక్షల రివిజనరీ బోనస్, రూ.11.50 లక్షల ఫైనల్ అడిషనల్ బోనస్ కలిసి ఉంటాయి.మెచ్యూరిటీ తర్వాత కూడా ఉచిత బీమా!ఈ పాలసీలోని అత్యంత ప్రత్యేకమైన ఫీచర్ 'హోల్ లైఫ్ రిస్క్ కవర్'. సాధారణ బీమా పాలసీల్లో మెచ్యూరిటీ సమయం ముగిసి డబ్బులు తిరిగి రాగానే బీమా రక్షణ కూడా ముగిసిపోతుంది. కానీ జీవన్ ఆనంద్‌లో అలా కాదు. 35 ఏళ్ల తర్వాత మీరు రూ.25 లక్షల మెచ్యూరిటీ సొమ్ము తీసుకున్నప్పటికీ, మీ రూ.5 లక్షల ఉచిత బీమా జీవితాంతం కొనసాగుతుంది. పాలసీదారుడు ఎప్పుడు మరణించినా (వయస్సుతో సంబంధం లేకుండా), వారి కుటుంబానికి లేదా నామినీకి ఆ రూ.5 లక్షల అదనపు మొత్తం అందుతుంది.

పన్ను ప్రయోజనాలు, లోన్ సౌకర్యం:

ఆర్థిక భద్రతతో పాటు, ఈ పథకం పన్ను ఆదా చేయడంలో కూడా ఎంతో సహాయపడుతుంది:

సెక్షన్ 80జ: మీరు చెల్లించే ప్రీమియంపై ఆదాయపు పన్ను మినహాయింపు పొందవచ్చు.

సెక్షన్ 10(10ఐ): మెచ్యూరిటీ సమయంలో వచ్చే మొత్తం, మరణానంతరం లభించే ప్రయోజనాలు పూర్తిగా పన్ను రహితం.

లోన్ సౌకర్యం: పాలసీ తీసుకున్న రెండు సంవత్సరాల తర్వాత అత్యవసర పరిస్థితుల్లో మీ డిపాజిట్ పై లోన్ పొందే అవకాశం ఉంది.

ఎవరు తీసుకోవచ్చు?వయోపరిమితి: 18 నుండి 50 సంవత్సరాల మధ్య ఉన్న భారతీయులెవరైనా ఈ పాలసీ తీసుకోవచ్చు.

టర్మ్: 15 నుండి 35 ఏళ్ల వరకు మీకు నచ్చిన కాలపరిమితిని ఎంచుకోవచ్చు.పు రక్షణ: అవసరమైతే యాక్సిడెంటల్ డెత్, ఇతర రైడర్లను కూడా జోడించుకోవచ్చు.

# శ్రేయస్ అయ్యర్ వర్సెస్ శుభ్‌మన్ గిల్.



భారత టీ20 క్రికెట్‌లో ఇప్పుడు ఒకే ఒక ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది.. తదుపరి కెప్టెన్ ఎవరు? 2028 టీ20 వరల్డ్ కప్, అదే ఏడాది జరిగే ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ (దీజజ×) ఇప్పటికే కసరత్తులు మొదలుపెట్టింది. ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానంలో కొత్త రక్తాన్ని ఎక్కించాలని బోర్డు భావిస్తోంది. ఈ రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్. మరి ఈ ఇద్దరిలో టీమిండియా పగ్గాలు చేపట్టే సత్తా ఎవరికి ఉంది? గణాంకాలు ఏం చెబుతున్నాయి? ఒకసారి వివరంగా తెలుసుకుందాం.కెప్టెన్సీ అనుభవం గురించి మాట్లాడితే శ్రేయస్ అయ్యర్ చాలా ముందున్నాడు. 2018-19 నుండే అతను కెప్టెన్సీ పాఠాలు నేర్చుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌ను విజయవంతంగా నడిపించడమే కాకుండా, కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=)కు టైటిల్ కూడా అందించాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును కూడా నడిపించిన ఘనత అయ్యర్ సొంతం. గిల్ ఐపీఎల్?లో అడుగుపెట్టినప్పుడే అయ్యర్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నాడు. కాబట్టి ప్రెజర్ హ్యాండిల్ చేయడంలో అయ్యర్‌కు తిరుగులేదు.మరోవైపు శుభ్‌మన్ గిల్ భారత క్రికెట్ ప్రిన్స్?గా ఎదుగుతున్నాడు. గిల్ గతేడాదే టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్ అయ్యాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ సిరీస్‌ను 2-2తో డ్రా చేయడంలో గిల్ కెప్టెన్సీని చాలా మంది మెచ్చుకున్నారు. అయితే, కొందరు విమర్శకులు గిల్ ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ స్పిన్నర్ అశ్విన్ వంటి వారు గిల్ బౌలర్లను సరిగ్గా వాడుకోవడంలో ఇంకా మెరుగుపడాలని సూచించారు. వైట్ బాల్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ చేతిలో ఓటములు గిల్ కెప్టెన్సీ రికార్డుపై కొంచెం మచ్చగా మిగిలాయి.గణాంకాలను పరిశీలిస్తే.. ఐపీఎల్ లో శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ కు 36 మ్యాచ్‌ల్లో నాయకత్వం వహించి 20 విజయాలు అందుకున్నాడు. అతని విన్నింగ్ పర్సెంటేజ్ 55.55%. అదే శ్రేయస్ అయ్యర్ విషయానికి వస్తే, అతను ఢిల్లీ, కేకేఆర్, పంజాబ్ జట్ల తరపున మొత్తం 97 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేశాడు. ఇందులో 54 విజయాలతో 58.51% విన్నింగ్ రేటు కలిగి ఉన్నాడు. ఈ లెక్కల ప్రకారం శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా గిల్ కంటే మెరుగైన ఫలితాలు ఇచ్చాడు.

శుభ్‌మన్ గిల్ భవిష్యత్తు కెప్టెన్‌గా ఎదగడంలో సందేహం లేదు. అతను ఇంకా నేర్చుకునే దశలోనే ఉన్నాడు. అయితే 2028 వంటి మెగా టోర్నమెంట్ల కోసం తక్షణమే ఒక పటిష్టమైన కెప్టెన్ కావాలంటే శ్రేయస్ అయ్యర్ సరైన ఎంపికగా కనిపిస్తున్నాడు. అయ్యర్ కి ఉన్న అనుభవం, వ్యూహాలు టీ20 ఫార్మాట్‌లో జట్టుకు బాగా కలిసొస్తాయి. మరి బీసీసీఐ సంప్రదాయ పద్ధతిలో అనుభవానికి ప్రాధాన్యత ఇస్తుందో లేక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని

# ఇల్లు ఇలా కొన్నారనుకోండి.! అప్పుల పాలు అయిపోతారు.



నేటికాలంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం లేదా ఇతర స్థిరమైన ఉద్యోగం రాగానే చాలామంది చేసే మొదటి పని హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేయడం. అయితే, ఇది ఎల్లప్పుడూ సరైన నిర్ణయం కాకపోవచ్చని బిజినెస్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇల్లు కొనడం అనేది కేవలం ఒక డ్రీమ్ మాత్రమే కాదు, అది ఒక పెద్ద ఆర్థిక బాధ్యత. అందుకే అఫోర్డబిలిటీ అనేది ఇక్కడ చాలా ముఖ్యం. కెరీర్ ప్రారంభంలోనే భారీ ఈఎంఐ భారం నెత్తి మీద వేసుకుంటే, అది మీ స్వేచ్ఛను హరిస్తుంది.ఉదాహరణకు, మీకు బెటర్ శాలరీతో వేరే సిటీలో ఆఫర్ వచ్చినా లేదా ఉద్యోగం వదిలేసి ఏదైనా కొత్తగా చేయాలన్నా ఈ ఈఎంఐలు మీకు అడ్డుగోడలా మారుతాయి. మీ శాలరీలో 30 శాతం నుండి గరిష్టంగా 40 శాతం మించి ఈఎంఐ ఉండకూడదని సూచించారు. ఒకవేళ మీ శాలరీ రూ. 1 లక్ష అయితే, మీ ఈఎంఐ రూ. 40 వేలు దాటకూడదు. ఈ ప్రాథమిక సూత్రం పాటిస్తే మీ ఆర్థిక భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది. అంతకంటే ఎక్కువ ఉంటే అది మీ ఆర్థిక భద్రతను ప్రమాదంలో పడేస్తుంది. అయితే, బాగా అభివృద్ధి చెందుతున్న ఏరియాలలో ఇల్లు కొనడం వల్ల లాభం కూడా ఉంటుంది. ఏ ఏరియాల్లో భూమి రేట్లు వేగంగా పెరుగుతాయో గమనించి ఇన్వెస్ట్ చేస్తే, అద్భుతమైన ప్రాపర్టీ అప్రిసియేషన్ పొందవచ్చని చెబుతున్నారు. మీకు 20 శాతం నుండి 40 శాతం వరకు డౌన్ పేమెంట్ చేసే అవకాశం ఉండి, మీరు ఉంటున్న సిటీలోనే పర్మనెంట్‌గా ఉండాలనుకుంటే ఇల్లు కొనడం మంచిదే. కానీ కేవలం సమాజం కోసం లేదా సెంటిమెంట్ కోసం అప్పుల ఊబిలోకి వెళ్లడం సరికాదు. కెరీర్ మధ్యలో, అంటే 30-35 ఏళ్ల వయస్సులో ఇల్లు కొనడం మరింత తెలివైన నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పటికి మీ ఆర్థిక స్థితి, కెరీర్‌పై మీకు పూర్తి అవగాహన వస్తుంది.

# ఐపీఎల్ స్టార్లకు బీసీసీఐ వార్నింగ్.. రూల్స్ బ్రేక్ చేస్తే కెరీర్ రిస్క్‌లో పడటం ఖాయం




ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతున్న వేళ, ఆటగాళ్ల క్రమశిక్షణ, భద్రతా నియమాల విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) అత్యంత కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. మైదానంలో ఆట కంటే బయట జరుగుతున్న కొన్ని పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఆటగాళ్లు, అధికారుల గదుల్లోకి అనుమతి లేని వ్యక్తులు ప్రవేశిస్తున్నారనే వార్తలపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఫ్రాంచైజీలకు, ఆటగాళ్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

అసలేం జరిగింది? బీసీసీఐ సీరియస్ ఎందుకు?ఐపీఎల్ జట్లతో సంబంధం లేని వ్యక్తులు టీమ్ బస్సుల్లో ప్రయాణించడం, ఆటగాళ్లు, అధికారుల గదుల్లోకి అక్రమంగా ప్రవేశించడం వంటి ఘటనలు బీసీసీఐ దృష్టికి వచ్చాయి. ఇది యాంటీ కరప్షన్ ప్రోటోకాల్స్ (అవినీతి నిరోధక నియమాలు)కు విరుద్ధమని సైకియా స్పష్టం చేశారు. ఆటగాళ్ల భద్రత, ఐపీఎల్ గౌరవాన్ని కాపాడటం తమ బాధ్యతని, ఇలాంటి అక్రమ ప్రవేశాలను ఏమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు నేటి సాయంత్రం(మే 8 2026) ఒక కొత్త అడ్వైజరీ (మార్గదర్శకాలు) విడుదల చేయనున్నట్లు తెలిపారు.రాజస్థాన్ రాయల్స్ చుట్టూ వివాదాలు గత నెలలో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సంబంధించిన రెండు ప్రధాన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. గౌహతిలో జరిగిన మ్యాచ్ సందర్భంగా టీమ్ మేనేజర్ రోమీ భిందర్ డగౌట్‌లో మొబైల్ ఫోన్ వాడుతూ దొరికిపోయారు. దీనికి గాను ఆయనకు రూ.1 లక్ష జరిమానా విధించి హెచ్చరించారు. ఆ తర్వాత కెప్టెన్ రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో వేపింగ్ చేస్తూ కనిపించారనే వార్తలు వైరల్ అయ్యాయి. ఇలాంటి ఘటనలు పబ్లిక్ డొమైన్‌లో ఉండటం బీసీసీఐ ప్రతిష్టను దెబ్బతీస్తోందని సైకియా ఆవేదన వ్యక్తం చేశారు.డగౌట్ పవిత్రత, టీమ్ ఓనర్ల జోక్యం మ్యాచులు జరుగుతున్నప్పుడు టీమ్ ఓనర్లు, ఉన్నతాధికారులు ఆటగాళ్లతో రిస్ట్రిక్టెడ్ ఏరియాల్లో కలవడంపై కూడా బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. డగౌట్ అనేది ఆటగాళ్లు మరియు కోచింగ్ స్టాఫ్ కు మాత్రమే పరిమితం కావాలని, అక్కడ నిబంధనల అమలులో జాప్యం జరుగుతోందని సైకియా అభిప్రాయపడ్డారు. రూల్స్ ఎవరికైనా ఒకటేనని, ఓనర్లు అయినా, స్టార్ ప్లేయర్లు అయినా నియమాలను పాటించాల్సిందేనని ఆయన కరాఖండీగా చెప్పారు.కఠిన చర్యలు తప్పవుబీసీసీఐ కార్యదర్శి మాటలను బట్టి చూస్తే, ఐపీఎల్ లో ఇకపై ఉదారతకు తావు లేదని అర్థమవుతోంది. భవిష్యత్తులో ఏ చిన్న పొరపాటు జరిగినా కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఆటగాళ్లను సస్పెండ్ చేయడానికి కూడా

# పసిడి ప్రియులకు అలర్ట్..



తక్కువ ధరకే బంగారం కొనాలంటే ఈ సమయం కోసం వేచి చూడాల్సిందే!

ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పుడు లేదా ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు పెట్టుబడిదారులకు కనిపించే ఏకైక సురక్షిత ఆశ్రయం 'బంగారం'. కేవలం ఆభరణంగానే కాకుండా, ఆపద కాలంలో ఆదుకునే ఆస్తిగా పసిడికి ఎనలేని గుర్తింపు ఉంది. అయితే బంగారం ఎప్పుడు పడితే అప్పుడు కొనడం కంటే, ధరలు తగ్గే కాలాన్ని బట్టి కొనుగోలు చేస్తే గరిష్ఠ లాభాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

ధరలు ఎప్పుడు తగ్గుతాయి?

చారిత్రక గణాంకాలను పరిశీలిస్తే, బంగారం ధరలు సంవత్సరం పొడవునా ఒకేలా ఉండవు. 1975 నుండి ఉన్న డేటా ప్రకారం.. అనువైన సమయం: సాధారణంగా వసంత, వేసవి కాలాల్లో ధరలు కొంత మేర తగ్గుముఖం పడతాయి. ముఖ్యంగా మార్చి, ఏప్రిల్ నెలలు బంగారాన్ని కొనుగోలు చేయడానికి అత్యంత అనువైన సమయాలని చెబుతున్నారు. రెండో ఛాన్స్: జూన్, జూలై నెలల్లో కూడా ధరలు కొంత మేర తగ్గే అవకాశం ఉంటుందిధరలు ఎప్పుడు పెరుగుతాయిసాధారణంగా ఆగస్టు చివరి నుండి డిసెంబర్ వరకు పసిడి ధరల్లో పెరుగుదల కనిపిస్తుంది. గరిష్ఠ ధరలు ప్రపంచవ్యాప్త పండుగలు, పెళ్లిళ్ల సీజన్, సెలవుల కారణంగా డిమాండ్ పెరిగి, సెప్టెంబర్ నెలలో బంగారం ధరలు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయి. జనవరి, ఆగస్టు, డిసెంబర్ నెలల్లో కూడా కాలానుగుణంగా ధరలు పెరుగుతుంటాయి.2026 నాటికి ధరల అంచనా ఎలా ఉంది?ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకులు భవిష్యత్తులో బంగారం ధరలపై ఆసక్తికరమైన అంచనాలను వెలువరించాయి. బ్యాంక్ ఆఫ్ అమెరికా, హెచ్‌ఎస్‌బీసీ (సూదీజ) వంటి సంస్థలు బంగారం ధర ఔన్సుకు వి5,000 మార్కును చేరుకోవచ్చని అంచనా వేస్తున్నాయి. గోల్డ్‌మన్ సాక్స్ సుమారు వి4,900 వరకు ఉండవచ్చని పేర్కొంది. డ్యుయిష్ బ్యాంక్, మోర్గాన్ స్టాన్లీ వంటి సంస్థలు ధరలు వి4,000 నుండి వి4,200 మధ్య ఉండవచ్చని విశ్లేషిస్తున్నాయి.

ఇక యూబీఎస్ (ఖదీూ), ఐఎన్జీ (×చీ+) బ్యాంక్ వంటివి వి3,500 నుండి వి3,700 స్థాయిలను అంచనా వేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర

# ‘కరుప్పు‘ చిత్రానికి యూకే సెన్సార్ బోర్డు గ్రీన్ సిగ్నల్

తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం ‘కరుప్పు‘ విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రానికి బ్రిటన్ సెన్సార్ బోర్డు ఎలాంటి కట్స్ లేకుండా ‘అన్ కట్ 15‘ సర్టిఫికేట్ జారీ చేసింది. మే 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రానికి, ఇప్పటికే భారత సెన్సార్ బోర్డు ‘U/A‘ సర్టిఫికేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. యూకే, యూరప్‌లో ఈ సినిమాను పంపిణీ చేస్తున్న అహింస ఎంటర్‌టైన్‌మెంట్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.“యూకే సెన్సార్ బోర్డు ‘కరుప్పు‘ చిత్రాన్ని వీక్షించి, కట్స్ లేకుండా ‘15‘ రేటింగ్ ఇచ్చింది. మే 14న థియేటర్లలో భారీ పండగ వాతావరణం ఖాయం“ అని నిర్మాణ సంస్థ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. దర్శకుడు ఆర్జే బాలాజీ అద్భుతంగా సినిమాను తీశారని ప్రశంసించింది. గతేడాది సూర్య పుట్టినరోజున విడుదలైన ‘కరుప్పు‘ టీజర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

ఈ చిత్రంలో సూర్య ‘శరవణన్‘ అనే లాయర్ పాత్రలో, అలాగే ‘కరుప్పు‘ అనే మరో పేరుతో కనిపిస్తారని టీజర్ ద్వారా స్పష్టమైంది. పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలు, పంచ్ డైలాగులతో ఇది పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, యోగి బాబు, నాటి, మలయాళ నటులు ఇంద్రాన్స్, శివాడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ‘బిగిల్‘, ‘జవాన్‘ వంటి భారీ చిత్రాలకు పనిచేసిన జీకే విష్ణు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం మే 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.






# మనం చేసే పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలి

## : శోభిత ధూళిపాళ

సినీ నటి, హీరో అక్కినేని నాగచైతన్య భార్య శోభిత ధూళిపాళ తన కెరీర్‌తోనే కాకుండా, తన వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. నాగచైతన్యతో వివాహం తర్వాత వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే, వృత్తి పరంగా కూడా ఆమె బిజీగా ఉంటున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రీలత అడెపల్లి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు మహిళలను అభినందిస్తూ ఒక ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ జాబితాలో శోభిత పేరును కూడా ప్రస్తావించడం విశేషం. ప్రపంచ వేదికలపై తెలుగు వారి ప్రతిభను చాటుతున్న మహిళలందరినీ ఒకే చోట చేర్చి గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది.

శ్రీలత పోస్ట్‌పై శోభిత స్పందిస్తూ తన జీవిత సూత్రాన్ని పంచుకున్నారు. జీవితంలో మనం చేసే ప్రతి పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలని... అప్పుడే ఆ క్షణాలు అర్థవంతంగా ఉంటాయని చెప్పారు. ఇతరుల కోసం కాకుండా, మనకు మనం నిజాయతీగా ఉండటం, మనల్ని మనం గౌరవించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారానే సమాజంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు.

# అది వ్యక్తి విజయం కాదు.. ప్రజా విశ్వాసం

## : విజయ్‌కు మద్దతుగా మంచు మనోజ్‌పోస్ట్

తమిళనాడు రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంది. వామపక్ష పార్టీలు, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) మద్దతు ప్రకటించడంతో టీవీకే కూటమి మ్యాజిక్ ఫిగర్‌ను అందుకుంది. ఈ నేపథ్యంలో విజయ్ త్వరలోనే గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటును కోరనున్నారని తెలుస్తోంది.ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. విజయ్ విజయంపై తన ఆనందాన్ని, అభిప్రాయాలను పంచుకుంటూ మనోజ్ చేసిన వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. “తమిళనాడులో ప్రజల తీర్పే అత్యున్నత శక్తి. మార్పు కోసం ప్రజలు ఏకం అయితే చరిత్ర కూడా మారిపోతుంది“ అని పేర్కొన్నారు. ఎన్నో విమర్శలు, ట్రోల్స్, అడ్డంకులు ఎదురైనా తన తొలి ఎన్నికల్లోనే విజయ్ సత్తా చాటారని కొనియాడారు.“దళపతి విజయ్ అనే పేరు ఇప్పుడు సామాన్య ప్రజల్లో ఆశకు ప్రతీకగా మారింది. ప్రజలను గుండెల్లో పెట్టుకునే నాయకులను తమిళనాడు ఎప్పుడూ ఆదరిస్తుంది“ అని మనోజ్ పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ విజయం కాదని, మార్పు కోసం ఎదురుచూస్తున్న ప్రజల భావోద్వేగానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. డీఎంకే, ఏఐఏడీఎంకే మళ్లీ ఒక్కటవుతాయన్న ప్రచారాన్ని ఆయన పుకార్లుగా కొట్టిపారేశారు. దశాబ్దాలుగా ప్రజా తీర్పును గౌరవిస్తున్న ఆ పార్టీలకు ప్రజాస్వామ్య విలువల గురించి బాగా తెలుసని అభిప్రాయపడ్డారు.




# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్



వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదిమంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక -ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026- వేడుకలో -బ్యూటీ అంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్- పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది.

కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ -హైఫన్- అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై-పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు - గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు.




తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందుబాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో విజయవంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యూర్‌గా నిలబెట్టింది.వ్యాపారవేత్తగా బిజీగా ఉన్నా.. కృతి తన గ్లామర్ ప్రపంచాన్ని ఏమాత్రం విస్మరించడం లేదు. తాజాగా ప్రఖ్యాత -జీక్యూ- మ్యాగజైన్ కవర్ పేజీపై అదిరిపోయే డిజైనర్ లుక్ తో మెరిసిపోయింది. కృతి రెడ్ టాప్- షార్ట్స్ ధరించి ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సమ్మర్ కి అనుగుణంగా ఉండే విభిన్నమైన డిజైనర్ దుస్తులను ధరించి ఫోజులిచ్చింది. ఈ బ్యూటీ ఆకర్షణీయమైన రూపంతో పాటు .. తను షేర్ చేస్తున్న వ్యక్తిగత విషయాలు కూడా నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. తాను మనసున్న -రొమాంటిక్- వ్యక్తినని, ప్రేమ - సంబంధాల విషయంలో నమ్మకానికి, నిబద్ధతకు, నిజాయితీకి తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా కృతి వెల్లడించారు.సినిమా రంగంలో అగ్ర హీరోయిన్‌గా రాణిస్తూనే.. వ్యాపార రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న కృతి సనన్ ప్రయాణం బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. ఒకవైపు కళాత్మక రంగం.. మరోవైపు సాంకేతికతతో కూడిన స్కిన్ కేర్ బిజినెస్.. రెండింటినీ సమతుల్యం చేస్తూ ఈ బ్యూటీ సాగిస్తున్న ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. పట్టుదల.. స్పష్టమైన విజన్ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని కృతి సనన్ నిరూపిస్తున్నారు. 2026లో కృతి అందుకున్న ఈ పురస్కారం కెరీర్‌లో మరొక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. కాక్ టెయిల్ 2లో కృతి సనన్ నయా గ్లామర్‌లి 2026 జూన్ 19న విడుదల కాబోతున్న -కాక్ టెయిల్ 2- చిత్రంలో కృతి సనన్ అల్లీ అనే అత్యంత స్టైలిష్- బోల్డ్ పాత్రలో కనిపిస్తోంది. ఈ సినిమా 2012 నాటి ఒరిజినల్ చిత్రానికి సీక్వెల్ కాకపోయినా అదే తరహా ఆధునిక స్నేహబంధాలు.. క్రిటికల్ ప్రేమ కథాంశంతో రూపొందుతోంది.

# ప్రేమకు లొంగిపోయిన ‘రౌడీ జనార్ధన‘..

## విజయ్ పుట్టినరోజున ఇంట్రెస్టింగ్ పోస్టర్



విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త చిత్రం ‘రౌడీ జనార్ధన‘ నుంచి చిత్రబృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఈ స్టిల్ మరింత ఆసక్తిని పెంచింది.విడుదల చేసిన ఈ కొత్త పోస్టర్‌లో విజయ్ దేవరకొండ వర్షంలో తడుస్తూ, చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉన్నారు. ఓ యువతి పాదాలను ఆయన తన ఛాతీపై ఉంచుకుని, రొమాంటిక్‌గా చూస్తూ కనిపించారు. చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ.. “ప్రపంచంతో పోరాడే మనిషి... కానీ ప్రేమకు మాత్రమే లొంగిపోతాడు. మా రౌడీ జనార్ధన విజయ్ దేవరకొండకు పుట్టినరోజు శుభాకాంక్షలు“ అని క్యాప్షన్ జోడించింది.‘రాజా వారు రాణి గారు‘ చిత్రంతో గుర్తింపు పొందిన రవికిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సరసన కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో విజయ్ దేవరకొండ సరికొత్త గెటప్, డైలాగ్ డెలివరీతో మాస్ అవతారంలో కనిపించి అంచనాలు పెంచేశారు.

1980ల కాలంలో తూర్పు గోదావరి జిల్లా నేపథ్యంలో సాగే ఈ కథను తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో డిసెంబర్ లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com